RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 355, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, శుక్రవారం - 04 - ఏప్రిల్ - 2025 , వెల రూ.5/-

## సునీతను ఏమైనా చేస్తారనే
# భయం నాలో ఉంది



- వివేకా హత్య కేసులోని నిందితులు ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోతున్నారన్న షర్మిల
- అవినాశ్ బెయిల్ పై ఉండటం వల్లే సునీతకు న్యాయం జరగడం లేదని వ్యాఖ్య
- హత్య జరిగినప్పుడు అక్కడ అవినాశ్ రెడ్డి ఉన్నారన్న షర్మిల

అమరావతి: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు గురించి ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి బెయిల్ పై బయట ఉంటూ సాక్షులను బెదిరిస్తున్నారని అన్నారు. వివేకా హత్య కేసులోని సాక్షులు ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా 2లో



## చెన్నైలో కార్ల్ మార్క్స్ విగ్రహం: సీఎం స్టాలిన్

కార్ల్ మార్క్స్ కాలంలోనే లేబర్ ఉద్యమం ఓ శతాబ్ధం పాటు సాగింది

అసెంబ్లీలో రూల్ 110 కింద సుమోటో ప్రకటన

ప్రపంచ నేత కార్ల్ మార్క్స్‌కు ద్రవిడ మోడల్ ప్రభుత్వం నివాళి

2లో




# వక్ఫ్ సవరణ బిల్లు-2025 లోక్‌సభ ఆమోదం!

- అందరూ అంగీకరించాల్సిందే: అమిత్ షా
- యూపీఏ ప్రభుత్వ తప్పిదమే కారణం: కిరెణ్ రిజిజు
- ఈ బిల్లుకు అనుకూలంగా 288 మంది సభ్యులు ఓటు వేయగా, 232 మంది వ్యతిరేకించారు
- ఈ బిల్లుపై దాదాపు 12 గంటల పాటు సుదీర్ఘమైన చర్చ
- హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఈ బిల్లును వ్యతిరేకిస్తూ సభలోనే బిల్లు కాపీని చింపేశారు

ఢిల్లీ: నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న వక్ఫ్ (సవరణ) బిల్లు - 2025 లోక్‌సభలో ఆమోదం పొందింది. ఈ బిల్లుకు అనుకూలంగా 288 మంది సభ్యులు ఓటు వేయగా, 232 మంది వ్యతిరేకించారు. అంతకుముందు ఈ బిల్లుపై దాదాపు 12 గంటల పాటు సుదీర్ఘమైన చర్చ జరిగింది. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని విపక్ష ఇండియా కూటమి ఆరోపించగా, ప్రభుత్వం మాత్రం పారదర్శకత కోసమే ఈ బిల్లును తీసుకువచ్చామని సమర్థించుకుంది. మధ్యాహ్నం 12 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు జరిగిన వాడివేడి చర్చలో ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీసేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర పన్నిందని విపక్షాలు తీవ్రంగా విమర్శించాయి.

హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఈ బిల్లును వ్యతిరేకిస్తూ సభలోనే బిల్లు కాపీని చింపేశారు. అధికార ఎన్డీయే కూటమి ఎంపీలు మాత్రం ఈ బిల్లును సమర్థించారు. విపక్షాలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయని వారు ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది. ఎగువ సభలో దీనిపై చర్చ కోసం 8 గంటల మిగతా 2లో



## ఇది హెచ్‌సీయూ విద్యార్థుల విజయం..

- కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీం తీర్పుపై కేటీఆర్
- విద్యార్థుల నిస్వార్థ నిరంతర స్ఫూర్తివంతమైన పోరాటం వల్లనే ఈ సానుకూల తీర్పు



- 400 ఎకరాల్లో చెట్ల నరికివేత పనులు ఆపాలని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ

2లో

## 'గతంలో చంద్రబాబు బిల్లి రావుకు అప్పనంగా
# 400 ఎకరాలు కట్టబెట్టాడు...

- హెచ్‌సీయూ విద్యార్థులపై కేసులు ఎత్తివేస్తాం
- వర్సిటీలో విద్యార్థులపై పోలీసులు దుందుడుకుగా వ్యవహరించవద్దు
- హెచ్‌సీయూకు సంబంధించిన ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోదని స్పష్టం



ఢిల్లీ: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామని తెలిపారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. వర్సిటీలో విద్యార్థులపై పోలీసులు దుందుడుకుగా వ్యవహరించవద్దని సూచనలు చేశారు. అలాగే, హెచ్‌సీయూకు సంబంధించిన ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోదని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో మాట్లాడుతూ..'గతంలో చంద్రబాబు బిల్లి రావుకు అప్పనంగా 400 ఎకరాలు కట్టబెట్టాడు. భారత్ ఐఎంజీ బోగస్ మిగతా 2లో

## థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ

థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు

ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటన

ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' కూటమి సమావేశం





## చైనా ఆక్రమిస్తోందన్న రాహుల్.. ఒక్క ఇంచు పోలేదన్న ఎంపీ ఠాకూర్

భారత భూభాగానికి చెందిన 4 వేల చదరపు కిలోమీటర్ల స్థలాన్ని చైనా ఆక్రమించింది

అమెరికా విధిస్తున్న దిగుమతి సుంకాల వల్ల భారతీయ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుంది

# మంగళగిరిని టీడీపీ కంచుకోటగా మార్చుతా

## ఇచ్చిన మాట ప్రకారమే పేదలకు 'పట్టా'భిషేకం

- పేదలకు ఉచితంగా శాశ్వత గృహ పట్టాలు
- గోవిందు అనే వ్యక్తి కుటుంబానికి స్వయంగా పట్టా అందించిన మంత్రి లోకేశ్
- ముఖ్యమైన హామీని నెరవేర్చడం సంతోషంగా ఉందని వెల్లడి



మంగళగిరి: రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఉండవల్లిలో దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు ఉచితంగా శాశ్వత గృహ పట్టాలను అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా, 15 సంవత్సరాలుగా కొండవాలు ప్రాంతంలో నివసిస్తున్న రాజమండ్రి గోవిందు కుటుంబానికి స్వయంగా వారి ఇంటికి వెళ్లి కొత్త బట్టలు పెట్టి శాశ్వత పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పేదలకు 'పట్టా'భిషేకం చేస్తున్నామని, ముఖ్యమైన హామీని నెరవేర్చడం సంతోషంగా ఉందన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో అటవీ, దేవాదాయ, రైల్వే, ఇరిగేషన్ భూముల్లో ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న ప్రజల కష్టాలను చూశానని, వారికి శాశ్వత పట్టాలు ఇవ్వాలని నిర్ణయించానని తెలిపారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు మూడు విడతలుగా శాశ్వత పట్టాలు ఇవ్వాలని నిర్ణయించామని, మొదటి విడతలో 150 గజాల్లోపు ఉంటున్న 3 వేల మందికి పట్టాలు ఇస్తున్నామని, రెండో విడతలో ఎండోమెంట్స్, రైల్వే భూముల్లో నివసించేవారికి, మూడో విడతలో మిగిలిన వారందరికీ పట్టాలు అందజేస్తామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవడానికి గత ఐదేళ్లుగా తన సొంత నిధులతో 26 సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించినట్లు లోకేశ్ తెలిపారు. ఉచిత తాగునీటి ట్యాంకర్లు, గ్రావెల్ రోడ్ల మిగతా 2లో

## వక్ఫ్ బిల్లును లోక్‌సభలో
# 'బుల్‌డోజ్' చేశారు



- వక్ఫ్ బిల్లు విషయంలో తమ పార్టీ వైఖరి స్పష్టంగా ఉంది
- 12 గంటల పాటు చర్చించినప్పటికీ ప్రతిపక్షాల సభ్యులకు ఎక్కువగా మాట్లాడే అవకాశం ఇవ్వలేదు
- ఈ బిల్లు దేశ ప్రయోజనాలు, ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మారుతుందంటూ ఆందోళన వ్యక్తం
- రాజ్యాంగాన్ని కేవలం కాగితానికి పరిమితం చేస్తూ మోదీ ప్రభుత్వం దేశాన్ని అగాధంలోకి నెడుతోంది

ఢిల్లీ: వక్ఫ్ బిల్లును లోక్‌సభలో 'బుల్‌డోజ్' చేశారని కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియా గాంధీ విమర్శించారు. వివాదాస్పద పరిస్థితులు, ఉద్రిక్త వాతావరణం మధ్య లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు- 2024 ఆమోదం పొందిందని అన్నారు. వక్ఫ్ బిల్లు విషయంలో తమ పార్టీ వైఖరి స్పష్టంగా ఉందని సోనియా తెలిపారు. ఈ బిల్లును రాజ్యాంగంపై దారుణమైన మిగతా 2లో



## అందుకే రెడ్ బుక్ పేరెత్తాను

- మంగళగిరిలో పట్టాల పంపిణీ కార్యక్రమం
- పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- రెడ్ బుక్ పేరు చెబితే వైసీపీ నేతలు బెంబేలెత్తుతున్నారని ఎద్దేవా

2లో

## మమతా బెనర్జీకి కోర్ట్ లో గట్టి ఎదురుదెబ్బ

- నియామక ప్రక్రియ పూర్తిగా అవకతవకలతో నిండిపోయిందని ధర్మాసనం స్పష్టం



- కలకత్తా హైకోర్టు రద్దు చేసిన 25,753 ఉపాధ్యాయ నియామకాలను సుప్రీం కోర్టు కూడా చెల్లనివిగా ప్రకటించింది
- మూడు నెలల్లోగా కొత్త నియామక ప్రక్రియ చేపట్టి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశం

2లో

## ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా చేస్తా

- అనురాగ్ ఠాకూర్ చేసిన ఆరోపణలు తన ప్రతిష్టను దెబ్బతీశాయి
- నిరాధారమైన ఆరోపణలను నిరూపించాలని లేకుంటే ఠాకూర్ రాజీనామా చేయాలి



- వక్ఫ్‌బోర్డులు అవినీతి కేంద్రాలుగా మారాయని, వాటిని మార్చాల్సిన సమయం ఆసన్నమైంది

## రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు
# ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

- రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు
- వక్ఫ్ ఆస్తుల నిర్వహణపై కేంద్ర మంత్రి రిజిజు స్పష్టీకరణ
- వక్ఫ్ బోర్డులలో మహిళలకు ప్రాధాన్యం
- గిరిజన ఆస్తులకు రక్షణ కల్పిస్తూ వక్ఫ్ బిల్లు సవరణ
- ఇప్పటికే లోక్ సభలో వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం



ఢిల్లీ: కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నేడు రాజ్యసభలో వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. లోక్‌సభలో 12 గంటల సుదీర్ఘ చర్చ అనంతరం ఆమోదం పొందిన మరుసటి రోజే ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. వక్ఫ్ ఆస్తులను మిగతా 2లో

# చైనా ఆక్రమిస్తోందన్న రాహుల్.. ఒక్క ఇంచు పోలేదన్న ఎంపీ ఠాకూర్

న్యూఢిల్లీ: భారత భూభాగానికి చెందిన 4 వేల చదరపు కిలోమీటర్ల స్థలాన్ని చైనా ఆక్రమించినట్లు రాహుల్ గాంధీ ఆరోపించారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. అమెరికా విధిస్తున్న దిగుమతి సుంకాల వల్ల భారతీయ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిననున్నట్లు తెలిపారు. ఈ అంశాలపై ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని రాహుల్ డిమాండ్ చేశారు. జీరో అవర్‌లో ఎంపీ అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. బీజేపీ పాలనలో చైనాకు ఇంచు స్థలాన్ని కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే భారత భూభాగాన్ని చైనా ఆక్రమించినట్లు ఆరోపించారు. భారత్, చైనా మధ్య జరుగుతున్న 75వ దౌత్య వార్షికోత్సవ సంబరాలను రాహుల్ గాంధీ తప్పుపట్టారు. 4 వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగంపై చైనా అడుగు వేసిందని, చైనీస్ అంబాసిడర్‌తో కలిసి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొనడం షాక్‌కు గురిచేసిందని, చైనా ఆక్రమించిన ఆ స్థలంలో ఏం జరుగుతోందని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. మన భూభాగాన్ని మనం వెనక్కి తీసుకోవాలన్నారు. అమెరికా విధిస్తున్న సుంకాల వల్ల ఆటో, ఫార్మా, వ్యవసాయ పరిశ్రమలపై ప్రభావం పడనున్నట్లు చెప్పారు. చైనా ఆక్రమించిన భూమి గురించి కానీ, అమెరికా విధిస్తున్న సుంకాల గురించి కానీ ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నదో ప్రభుత్వం వెల్లడించాలని రాహుల్ అడిగారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ కౌంటర్ ఇచ్చారు. ఎవరి హయాంలో ఆక్సాయ్ చిన్ ప్రాంతాన్ని చైనా ఆక్రమించిందని ప్రశ్నించారు. హిందీ-చీనీ భాయ్ భాయ్ అంటూనే వెన్నుపోటు పొడిచిందెవరని ప్రశ్నించారు. డోక్లామ్ సమయంలో చైనీస్ అధికారులతో సూప్ తాగిందెవరని అడిగారు. చైనా నుంచి డబ్బులు తీసుకున్న ఫౌండేషన్ ఎవరిదని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ ఫౌండేషన్‌కు ఆ డబ్బు వెళ్లిందా లేదా తెలియదన్నారు. మోదీ సర్కారు .. డోక్లామ్ వివాదానికి గట్టి సమాధానం ఇచ్చిందన్నారు. ఇండియన్ ఆర్మీ ఎదురుదాడి చేసిందన్నారు. సరిహద్దుకు వెళ్లి ప్రధాని అక్కడి బలగాల్లో మనోధైర్యం నింపారన్నారు. రక్షణ మంత్రి కూడా వెళ్లినట్లు చెప్పారు. ఇంచు స్థలం కూడా ఎవరూ ఆక్రమించలేదన్నారు. రాజకీయ లబ్ధి కోసం చైనాతో కుమ్మక్కై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లు తెలిపారు.

# చెన్నైలో కార్ల్ మార్క్స్ విగ్రహం: సీఎం స్టాలిన్

చెన్నై: జర్మన్ తత్వవేత్త, సోషలిస్టు నేత కార్ల్ మార్క్స్ విగ్రహాన్ని చెన్నైలో ప్రతిష్టించనున్నట్లు తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. కార్ల్ మార్క్స్ కాలంలోనే లేబర్ ఉద్యమం ఓ శతాబ్దం పాటు సాగింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సభ్యుడు పీకే మూకియా థీవర్ స్మారక భవనాన్ని మధురై జిల్లాలో నిర్మించనున్నట్లు సీఎం స్టాలిన్ చెప్పారు. అసెంబ్లీలో రూల్ 110 కింద సుమోటో ప్రకటన చేశారు. ప్రపంచ నేత కార్ల్ మార్క్స్‌కు ద్రవిడ మోడల్ ప్రభుత్వం నివాళి అర్పించనున్నట్లు తెలిపారు. మార్క్స్ ఓ విజనరీ నేత అని, ఉద్యమకారుడని, కమ్యూనిజం ఫిలాసఫీని రూపొందించారని, ప్రపంచ కార్మికులను ఏకం చేశారని ఆయన అన్నారు.

# థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం థాయ్ రాజధాని బ్యాంకాక్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానికి అక్కడ ఎయిర్‌పోర్ట్‌లో ఘన స్వాగతం లభించింది. థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్ర ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ థాయ్ పర్యటకు వెళ్లారు. ఆ దేశంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు. ఇక థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు. ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు మోదీ శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు. మోదీ తన పర్యటనలో రెండు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలపై చర్చించనున్నారు.

### కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై

# విచారణ ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోని కంచ గచ్చిబౌలి భూములపై తదుపరి విచారణను తెలంగాణ హైకోర్టు ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా వేసింది. 400 ఎకరాల భూములపై ప్రభుత్వానికి, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ)కు మధ్య వివాదం నెలకొన్న విషయం విదితమే. ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లపై నిన్న వాదనలు విన్న హైకోర్టు, ఒక్కరోజు పనులను నిలిపివేయాలంటూ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. విచారణను నేటికి వాయిదా వేసింది. ఈ పిటిషన్లపై ఈరోజు మరోసారి విచారణ చేపట్టింది. ఈ కేసుకు సంబంధించి దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని అడ్వొకేట్ జనరల్ న్యాయస్థానాన్ని కోరారు. అడ్వొకేట్ జనరల్ విజ్ఞప్తి మేరకు తదుపరి విచారణను ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు కంచ గచ్చిబౌలి భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దని నిన్న జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# హైదరాబాద్ సహా తెలంగాణ అంతటా దంచికొడుతున్న వానలు

హైదరాబాద్: తెలంగాణలో పలు జిల్లాలలో వాతావరణం ఒక్కసారిగా మారింది. గురువారం మధ్యాహ్నం నుంచి ఉరుములతో, మెరుపులతో భారీగా వర్షం ఎడతెరిపి ఇవ్వకుండా దంచికొడుతోంది. దీంతో రోడ్లపై నీరు ఏరులై పారుతోంది. భారీ వర్షం కారణంగా ప్రజలు ఉక్కపోత నుంచి ఊరట పొందుతున్నప్పటికీ.. అకాల వర్షంతో రైతన్నలు మాత్రం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాల్లో భారీ వర్షం పడుతుండగా.. సంగారెడ్డి, సిద్ధిపేట, నిజామాబాద్‌లోనూ కుంభవృష్టి కురిసింది. హైదరాబాద్‌లో భారీ వర్షం కారణంగా రోడ్లు నీట మునిగాయి. పంజాగుట్ట-ఖైరతాబాద్ ప్రధాన రహదారిపై మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. మెర్క్యూరీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలిపోయింది. అయితే ఈ ప్రమాదం నుంచి ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. భూ ఉపరితలం వేడెక్కడం, ద్రోణి ప్రభావంతో క్యుములో నింబస్ మేఘాలు ఏర్పడి వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ ముందస్తు ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఉత్తర తెలంగాణతో పాటు పలు జిల్లాల్లో వానలు పడుతున్నాయి. నిజామాబాద్ జిల్లాలో చాలా చోట్ల ఏకధాటిగా రెండు గంటలపాటు వాన కురవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. శ్రీశైలంలోనూ నాన్ స్టాప్‌గా వానపడడంతో భక్తులు ఇబ్బంది పడ్డారు. మరోవైపు నాగర్‌కర్నూల్‌లో పిడుగు ధాటికి ఇద్దరు మహిళలు మృతి చెందారు. మరో మూడు నుంచి నాలుగు రోజులపాటు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం తెలిపింది. అయితే క్యుములో నింబస్ కారణంగా.. ఉత్తర తెలంగాణకు వడగండ్లు, ఉరుములు మెరుపులతోనూ వానలు పడొచ్చని హెచ్చరిస్తోంది. అకాల వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని రైతులకు అధికారులు ముందస్తు సూచనలు చేశారు. అయినప్పటికీ కొన్ని చోట్ల పంటలు నాశనం కాగా, కల్లాల్లో ధాన్యం తడిసి ముద్దైనట్లు తెలుస్తోంది.

# ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా చేస్తా

న్యూఢిల్లీ : బిజెపి ఎంపి అనురాగ్ ఠాకూర్ తనపై చేసిన భూకబ్జా ఆరోపణలు నిరూపిస్తే.. తాను రాజీనామా చేస్తానని రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జునఖర్గే సవాల్ విసిరారు. అనురాగ్ ఠాకూర్ చేసిన ఆరోపణలు తన ప్రతిష్టను దెబ్బతీశాయని.. తనపై చేసిన నిరాధారమైన ఆరోపణలను నిరూపించాలని లేకుంటే ఠాకూర్ రాజీనామా చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. కాగా, బిజెపి ఎంపి అనురాగ్ ఠాకూర్ వక్ఫ్ సవరణ బిల్లుపై లోక్‌సభలో చర్చ సందర్భంగా కాంగ్రెస్‌ను తీవ్రంగా విమర్శించారు. వక్ఫ్‌బోర్డులు అవినీతి కేంద్రాలుగా మారాయని, వాటిని మార్చాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. భూముల్ని కాంగ్రెస్ వక్ఫ్‌బోర్డులకు అప్పనంగా అప్పగించందని ఠాకూర్ విమర్శించారు. తాజాగా ఈ అంశంపై కాంగ్రెస్ మరోసారి దేశంలో గందరగోళ వాతావరణాన్ని సృష్టిస్తోందని ఆరోపించారు.

# మమతా బెనర్జీకి కోర్ట్ లో గట్టి ఎదురుదెబ్బ

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో మమతా బెనర్జీ సర్కారుకు సుప్రీంకోర్టు భారీ షాక్ ఇచ్చింది.ఆ కేసులో దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. గతంలో కలకత్తా హైకోర్టు రద్దు చేసిన 25,753 ఉపాధ్యాయ నియామకాలను సుప్రీం కోర్టు కూడా చెల్లనివిగా ప్రకటించింది. నియామక ప్రక్రియ పూర్తిగా అవకతవకలతో నిండిపోయిందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ పోస్టులకు సంబంధించి చేపట్టిన నియామక ప్రక్రియ మలినపడిందని ధర్మాసనం ఆక్షేపించింది.ఆలోచించి ఆ నియామకాల ద్వారా కొలువులు సాధించిన దివ్యాంగులు యథావిథంగా తమ ఉద్యోగాలు చేసుకోవచ్చని తీర్పునిస్తున్నట్లు తెలిపింది. మూడు నెలల్లోగా కొత్త నియామక ప్రక్రియ చేపట్టి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది.

సెలక్షన్ టెస్ట్

ఈ కుంభకోణంపై గతేడాది ఏప్రిల్‌లో కలకత్తా హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. 2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ (ఎస్ ఎల్ ఎస్ టి ) టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నియామక ప్రక్రియ చెల్లదని స్పష్టం చేసింది. ఆ పరీక్షతో జరిపిన నియామకాలను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించింది. అంతేగాక, దీనికింద ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులు తమ వేతనాన్ని తిరిగి ఇచ్చేయాలని వెల్లడించింది. ఈ క్రమంలోనే తీర్పుపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ నేపథ్యంలోనే దీనిపై విచారణ జరిపిన సీజేఐ ధర్మాసనం ఫిబ్రవరి 10న తీర్పును రిజర్వ్‌లో పెట్టి తాజాగా వెలువరించింది. ఇక, ఈ కుంభకోణంపై మరింత సమగ్ర దర్యాప్తు జరపాలని గతంలోనే హైకోర్టు సీబీఐని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ దీదీ సర్కారు పిటిషన్ దాఖలు చేసింది.

సెలక్షన్ పరీక్ష

ఎయిడెడ్,ప్రభుత్వ ప్రాయోజిత, పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సి, గ్రూప్ డి స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష చేపట్టింది. 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికి పైగా పరీక్ష రాశారు. అనంతరం ఇందులో ఎంపిక ప్రక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చారు. కానీ, ఈ నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, దీనిపై దర్యాప్తు చేపట్టాలని న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి.కుంభకోణానికి సంబంధించిన కేసులో మాజీ విద్యాశాఖ మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత పార్థా ఛటర్జీని ఈడీ అరెస్టు చేసింది.ముఖ్యంగా సీజేఐ సంజీవ్ ఖన్నా,జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం.ఈ కేసులో వాస్తవాలను పరిశీలించామని, మొత్తం ఎంపిక ప్రక్రియలో అవకతవకలు, మోసం ఉన్నాయని పేర్కొంది.

# మంగళగిరిని టీడీపీ కంచుకోటగా మార్చుతా

మొదటి పేజి తరువాయి



ఉచిత తాగునీటి ట్యాంకర్లు, గ్రావెల్ రోడ్ల నిర్మాణం, కరోనా సమయంలో ఆక్సిజన్, టెలీ మెడిసిన్ సేవలు, ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథాలు, యువత కోసం క్రీడా పోటీలు వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రజలు తనపై నమ్మకంతో 91 వేల భారీ మెజారిటీతో గెలిపించారని, ఇది తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. మంగళగిరిలో 50 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం ద్వారా పార్కులు, రైతు బజార్లు అభివృద్ధి చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పైప్ లైన్ ద్వారా గ్యాస్ వంటి ప్రాజెక్టులు సిద్ధమవుతున్నాయని, శ్మశాన వాటికలు అభివృద్ధి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. త్వరలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని, చేనేతలకు కామన్ ఫెసిలిటీ సెంటర్, స్వర్ణకారులకు జెమ్స్ అండ్ జ్యువెలరీ పార్కు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మంగళగిరిని తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మారుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఇది హెచ్‌సీయూ విద్యార్థుల విజయం..

హైదరాబాద్ : కంచ గచ్చిబౌలి పర్యావరణ పరిరక్షణ కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల విజయం. విద్యార్థుల నిస్వార్థ నిరంతర స్ఫూర్తివంతమైన పోరాటం వల్లనే ఈ సానుకూల తీర్పు వచ్చింది. కంచ గచ్చిబౌలి భూముల పరిరక్షణ కోసం మద్దతు ఇచ్చిన ఉద్యమకారులు, సెలబ్రెటీలు, పర్యావరణ ప్రేమికులు, మీడియా, సోషల్ మీడియా.. ప్రతి ఒక్కరికీ విద్యార్థుల తరపున ధన్యవాదాలు అని కేటీఆర్ పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టుకు పంపింది. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా కోర్టు చేర్చింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని కోర్టు ఆదేశించింది. ఇది చాలా తీవ్రమైన అంశం అని జస్టిస్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నెల 16న తదుపరి విచారణ చేపట్టనుంది సుప్రీంకోర్టు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగిన సంగతి తెలిసిందే. 400 ఎకరాల్లో చెట్ల నరికివేత పనులు ఆపాలని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేసు విచారణను ఈ నెల 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టొద్దని ఆదేశించిన కోర్టు.. అప్పటిలోగా కౌంటర్ దాఖలు చేయాలని సూచించింది. హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై కౌంటర్ దాఖలు చేసేందుకు ఏజీ హైకోర్టును గడువు కోరారు. ఈ మేరకు కోర్టు కేసును వాయిదా వేసింది.

# అందుకే రెడ్ బుక్ పేరెత్తాను

మంగళగిరి: రెడ్ బుక్ పేరు చెప్పగానే వైసీపీ నాయకులు బెంబేలెత్తుతున్నారని మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఒకరికి గుండెపోటు వచ్చిందని, మరొకరు బాత్రూమ్ లో పడి చేయి విరగ్గొట్టుకున్నారని వ్యంగ్యం ప్రదర్శించారు. తాను రెడ్ బుక్ పేరెత్తితే వైసీపీ నేతలు గగ్గోలు పెడుతున్నారని, చట్టాలు ఉల్లంఘించిన వారికే రెడ్ బుక్ వర్తిస్తుందని లోకేశ్ స్పష్టంచేశారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో నిరుపేద కుటుంబానికి శాశ్వత పట్టా అందించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేసిందని, తాము అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. తాము ప్రతిపక్ష నేత ఇంటి గేటుకు తాళ్లు కట్టలేదని, తప్పుడు కేసులు బనాయించడం లేదని వ్యాఖ్యానించారు.

తప్పుడు ప్రచారం చేస్తున్నందుకే రెడ్ బుక్ పేరు చెప్పా

కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 35 వేల మంది ప్రజలు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు పొట్టచేతబట్టుకొని వలసలు వెళ్లారు. యువగళం పాదయాత్ర సమయంలో అక్కడ వలసలను నివారిస్తానని హామీ ఇచ్చా. ఆ మాటమేరకు కనిగిరిలో తొలి రిలయన్స్ సీబీజీ ప్లాంటు ఏర్పాటుచేశాం. అక్కడ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి 50 వేల ఎకరాల భూములు ఇచ్చేందుకు తమ రైతులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. దానిపై రిలయన్స్ డైరక్టర్ స్పందించి 50 ప్లాంట్లు అక్కడే ఏర్పాటుచేస్తామని అన్నారు. కరవు ప్రాంతంలో పెద్దఎత్తున యువతకు ఉపాధి కల్పించేందుకు ఇటువంటి ప్రాజెక్టులు తెస్తుంటే వైసీపీ వారికి కడుపు మంట దేనికి? బొబ్బలు వస్తాయంటూ దానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ దుష్ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే అటువంటి వారిని రెడ్ బుక్ లోకి ఎక్కిస్తానని చెప్పా.

జగన్ కు సొంతవాళ్లను కలిసేందుకే తీరికలేదు

సొంత చెల్లి, తల్లికి న్యాయం చేయలేని వారు మాకు చెబుతారా? ప్రిజనరీ ఆలోచనలన్నీ జైలువైపే ఉంటాయి. తప్పుచేశారు కనుక ఆయన ధైర్యంగా ప్రజల్లో తిరగలేకపోతున్నాడు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ సెక్యూరిటీ జగన్ కు కల్పించాం. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఎవరినీ కలవలేదు, ప్రతిపక్షంలోకి వెళ్ళిన తరువాత కూడా కనీసం కార్యకర్తలను కలిసే సమయం జగన్ కు లేదు. ప్రజలను కలిసే ఓపిక ఆయనకు ఎక్కడుంది? ప్రజాసమస్యలపై చిత్తశుద్ధి ఉంటే ఐదేళ్లు ఆయన నివసించే ప్రాంతంలో ప్రజల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదు? పైగా ఆయన ఇంటిదారి కోసం పేదోళ్ల ఇళ్లను కూల్చారు. పేదలకు అండగా నిలిచే ప్రజాప్రభుత్వం మాది. మాతో అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడలేక కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో మా ప్రభుత్వం పారదర్శకంగా దర్యాప్తు చేస్తోంది. తప్పుచేసిన వారు ఎవరైనా వదిలే ప్రసక్తిలేదని స్పష్టంచేశారు.

### బీఆర్ఎస్ రజతోత్సవ పాటను

# ఆవిష్కరించిన పార్టీ అధినేత కేసీఆర్

హైదరాబాద్ : బీఆర్ఎస్ రజతోత్సవ పాటను పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. రచయిత, గాయకుడు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రచించి గానం చేసిన బండెనక బండి కట్టి - గులాబీల జెండ పట్టి బీఆర్ఎస్ రజతోత్సవ పాటను పార్టీ అధినేత కేసీఆర్ గురువారం ఎర్రవెల్లి నివాసంలో ఆవిష్కరించారు. నాటి నుండి నేటి వరకు బీఆర్ఎస్ ప్రస్థానాన్ని పేర్కొంటూ రజతోత్సవం సందర్భంగా పాటలు, కళారూపాల్ని రూపొందించాలని ఈ సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్ రసమయికి సూచించారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బిల్లును లోక్‌సభలో 'బుల్‌డోజ్' చేశారు

మొదటి పేజి తరువాయి



ఈ బిల్లును రాజ్యాంగంపై దారుణమైన దాడిగా ఆమె అభివర్ణించారు. దేశ రాజకీయాల్లో తీవ్ర వివాదానికి కారణమైన వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎగువ సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించడానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశమైంది. గురువారం ఉదయం పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సోనియా గాంధీ మాట్లాడారు. లోక్‌సభ ప్రొసీడింగ్స్‌ను బుల్‌డోజ్ చేశారని ఆరోపించారు. 12 గంటల పాటు చర్చించినప్పటికీ ప్రతిపక్షాల సభ్యులకు ఎక్కువగా మాట్లాడే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. ఈ బిల్లు దేశ ప్రయోజనాలు, ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మారుతుందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. నేడు ఈ బిల్లు ఎగువ సభ ముందుకు రాబోతోందని.. ఇక్కడ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పార్టీ సభ్యులకు సూచించారు. ప్రతిపక్ష పార్టీల సమన్వయంతో రాజ్యసభలో ఈ బిల్లును తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కేవలం కాగితానికి పరిమితం చేస్తూ మోదీ ప్రభుత్వం దేశాన్ని అగాధంలోకి నెడుతోందని, రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడమే బీజేపీ ప్రధాన ఉద్దేశమని సోనియాగాంధీ ఆరోపించారు. భారత దేశాన్ని తమ నిఘా నేత్రంగా మార్చుకోవాలని మోదీ ప్రభుత్వ ఉద్దేశాన్ని బహిర్గతం చేయాలని నేతలకు సూచించారు. కాగా, వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించిన విషయం తెలిసిందే. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు ఈ బిల్లును కేంద్ర న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్‌సభలో ప్రవేశపెట్టగా.. 12 గంటల పాటు అంటే అర్ధరాత్రి 12 వరకూ దీనిపై చర్చ సాగింది. అనంతరం ఓటింగ్ జరిగింది. ఈ బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు వేశారు. 232 మంది దీన్ని వ్యతిరేకించారు. అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఈ బిల్లకు ఓటింగ్ ద్వారా ఆమోదం లభించింది. నేడు రాజ్యసభ ముందుకు ఈ బిల్లు రాబోతోంది.

### 'గతంలో చంద్రబాబు బిల్లి రావుకు అప్పనంగా

# 400 ఎకరాలు కట్టబెట్టాడు...

మొదటి పేజి తరువాయి



'గతంలో చంద్రబాబు బిల్లి రావుకు అప్పనంగా 400 ఎకరాలు కట్టబెట్టాడు. భారత్ ఐఎంజీ బోగస్ కంపెనీ అని నాటి ముఖ్యమంత్రి వైఎస్సార్ ఆ భూములను రద్దు చేసి ప్రభుత్వ ఆస్తులను కాపాడారు. ఆ వెంటనే భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకోకుండా, ప్రైవేటు వారికి లాభం కలిగేలా ఉపేక్షించింది. ప్రైవేటు వారికే ఆ భూములు కట్టబెట్టేలా బీఆర్ఎస్ పని చేసింది. మేం అధికారంలోకి రాగానే హైకోర్టు, సుప్రీంకోర్టులో పోరాటం చేసి 400 ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోగలిగింది. ఆ భూములతో హైటెక్ సిటీ ప్రాజెక్టును విస్తరించి ఐటీ కంపెనీలకు అప్పగిస్తాం. హెచ్‌సీయూకు సంబంధించిన ఇంచు భూమిని కూడా మేము తీసుకోము. పర్యావరణాన్ని, జీవజాలాన్ని కాపాడుతాం. విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తాం. విద్యార్థులపై పోలీసులు అనుచితంగా వ్యవహరించవద్దు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో అక్కడున్న విద్యార్థులను కొందరు రెచ్చగొడుతున్నారు. అభివృద్ధి కోసమే భూములను వినియోగిస్తాం. హెచ్‌సీయూకు ఇప్పటికే వేరే భూములను బదలాయించారు' అని చెప్పుకొచ్చారు.

# రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



మొదటి పేజి తరువాయి

వక్ఫ్ ఆస్తులను ముస్లిమేతరులు నిర్వహిస్తారనే తప్పుడు అభిప్రాయాన్ని ప్రతిపక్షాలు వ్యాప్తి చేస్తున్నాయని, అందులో నిజం లేదని రిజిజు స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు భారీ భూ బ్యాంకును కలిగి ఉన్నప్పటికీ ముస్లిం సమాజం ఎలా బాధపడుతోందో సచార్ కమిటీ నివేదిక పేర్కొన్న వైనాన్ని ఆయన ఉటంకించారు. రాజ్యసభలో రిజిజు మాట్లాడుతూ కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం 2013లో వక్ఫ్ బిల్లుకు సవరణలు చేసిందని, ఆ తప్పులను తాము తాజాగా చేసిన సవరణలు ఎలా సరిదిద్దుతాయో కూడా వివరించి చెప్పారు. వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగాన్ని 2013లో సెలెక్ట్ కమిటీ అంగీకరించిందని, దేశంలోనే ఇది మూడవ అతిపెద్ద భూ యజమానిగా ఉన్నప్పటికీ, మైనారిటీ వర్గానికి ప్రయోజనం చేకూర్చేందుకు వనరులను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైందని అన్నారు. వక్ఫ్ బోర్డుల కూర్పు గురించి వివరిస్తూ... కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో వక్ఫ్ బోర్డుల పాలకవర్గాల్లో మహిళా సభ్యులను చేర్చడానికి సంబంధించి ఒక ముఖ్యమైన సంస్కరణను తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. కేంద్ర వక్ఫ్ మండలిలో 10 మంది సభ్యులు ఉంటారని, అందులో ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలని, నలుగురు వ్యక్తులు భారత ప్రభుత్వ అదనపు కార్యదర్శి వంటి జాతీయ స్థాయి ప్రముఖులు ఉంటారని కిరణ్ రిజిజు వివరించారు. రాష్ట్రాల్లోని వక్ఫ్ బోర్డులో 11 మంది సభ్యులు ఉంటారని, అందులో ముగ్గురు ముస్లిమేతరులు ఉండవచ్చని, ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలని ఆయన అన్నారు. వక్ఫ్ బోర్డులోని సెక్షన్ 40ను రద్దు చేశామని, దీని ద్వారా ఏ ఆస్తి అయినా తమదేనని మతపరమైన సంస్థ క్లెయిమ్ చేసే అధికారం ఉండేదని తెలిపారు. ప్రభుత్వ భూమిని వక్ఫ్ క్లెయిమ్ చేయకూడదని, షెడ్యూల్డ్ తెగల ఆస్తులను మార్చడానికి వీల్లేదని, వాటిని వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించకూడదని స్పష్టం చేశారు. ఈ మేరకు రెండు పెద్ద సవరణలను చేశామని రిజిజు రాజ్యసభకు తెలియజేశారు.

# సునీతను ఏమైనా చేస్తారనే భయం నాలో ఉంది

మొదటి పేజి తరువాయి



వివేకా హత్య కేసులోని సాక్షులు ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వివేకా కూతురు సునీత ప్రాణాలకు కూడా రక్షణ లేదని షర్మిల అన్నారు. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు సునీతను ఏమైనా చేస్తారనే భయం తమలో ఉందని చెప్పారు. ఇటీవల తనకు కొన్ని విషయాలు తెలిశాయని... అవి తనను ఆలోచింపజేస్తున్నాయని అన్నారు. సునీతకు ఇద్దరు పిల్లలు ఉన్నారని చెప్పారు. అవినాశ్ బెయిల్ రద్దు చేయాలంటూ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్ లో పలు విషయాలను పేర్కొందని షర్మిల తెలిపారు. విచారణ అధికారులను అవినాశ్ పిలిపించుకుని బెదిరించినట్టు అఫిడవిట్ లో ఉందని... తప్పుడు రిపోర్టుపై అధికారులతో అవినాశ్ సంతకాలు చేయించినట్టు ఉందని చెప్పారు. అవినాశ్ బెయిల్ పై ఉండటం వల్లే సునీతకు న్యాయం జరగడం లేదని అన్నారు. వివేకాను సునీత, ఆమె భర్త చంపించినట్టు తప్పుడు రిపోర్టు ఇచ్చారని తెలిపారు. హత్య జరిగినప్పుడు ఘటనాస్థలిలో ఉన్నది అవవినాశ్ రెడ్డేనని చెప్పారు.

# వక్ఫ్ సవరణ బిల్లు-2025 లోక్‌సభ ఆమోదం!

మొదటి పేజి తరువాయి

ఎగువ సభలో దీనిపై చర్చ కోసం 8 గంటల సమయం కేటాయించారు. అనంతరం ఓటింగ్ నిర్వహించనున్నారు. రాజ్యసభలో కూడా ఎన్డీయేకు తగినంత మెజారిటీ ఉండటంతో ఈ బిల్లు అక్కడ కూడా సులువుగా ఆమోదం పొందే అవకాశం ఉంది.

- యూపీఏ ప్రభుత్వ తప్పిదమే కారణం: కిరెణ్ రిజిజు

వక్ఫ్ (సవరణ) బిల్లు -%2025ను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు బుధవారం మధ్యాహ్నం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం జరిగిన చర్చలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి, కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి మధ్య తీవ్రమైన వాగ్వాదం చోటుచేసుకుంది. ముస్లింల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎన్డీయే పేర్కొనగా, ఈ బిల్లు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని విపక్షాలు తీవ్రంగా ఆక్షేపించాయి. ఈ బిల్లు పేరును ఉమ్మీద్ (యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫీషియన్సీ అండ్ డెవలప్‌మెంట్ -యూఎంఈఈడీ)గా మారుస్తున్నట్లు రిజిజు ప్రకటించారు. చర్చను ప్రారంభిస్తూ తాము ప్రతిపాదించిన సవరణలు లేకపోతే పార్లమెంటు భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా పరిగణించాల్సి వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో ఆలిండియా ముస్లిం డెమొక్రటిక్ ఫ్రంట్ (ఏఐయూడీఎఫ్) చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్, పార్లమెంటు భవనం.. దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తుల్లో భాగమేనని వ్యాఖ్యానించిన నేపథ్యంలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లు కేవలం వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు సంబంధించినదని, ముస్లింల మత విశ్వాసాల్లో ఎలాంటి జోక్యం చేసుకోబోదని రిజిజు స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుపై సంయుక్త పార్లమెంటరీ సంఘం (జేపీసీ) ద్వారా సుదీర్ఘంగా చర్చలు జరిపామని, జేపీసీ సూచించిన అనేక సవరణలను అంగీకరించామని ఆయన తెలిపారు. అయినప్పటికీ, విపక్షాలు అవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆయన విమర్శించారు. యూపీఏ హయాంలో వక్ఫ్ చట్టానికి చేసిన మార్పుల వల్లనే ఈ సమస్యలు వచ్చాయని, ఆ చట్టాన్ని ఇతర చట్టాలకు అతీతంగా మార్చేశారని, అందుకే ఈ సవరణలు తప్పనిసరి అయ్యాయని రిజిజు పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏ మత సంస్థల వ్యవహారాల్లోనూ జోక్యం చేసుకోదని ఆయన హామీ ఇచ్చారు. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో వక్ఫ్ ఆస్తులు భారతదేశంలోనే ఉన్నాయని, వాటిని పేద ముస్లింల సంక్షేమానికి మాత్రమే ఉపయోగించాలని, అలా జరిగేలా చూడటమే ఈ బిల్లు లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నవారెవరో, వ్యతిరేకిస్తున్నవారెవరో దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ తరఫున గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ రిజిజు వాదనను తీవ్రంగా ఖండించారు. ఈ బిల్లు రాజ్యాంగ మౌలిక స్వరూపంపై దాడి అని ఆయన అభివర్ణించారు. రిజిజు చర్చకు సమాధానమిస్తూ మైనారిటీలకు భారతదేశం కంటే సురక్షితమైన దేశం ప్రపంచంలో లేదని అన్నారు. అత్యల్ప సంఖ్యాకులైన పార్సీలు కూడా ఇక్కడ సగర్వంగా జీవిస్తున్నారని ఆయన ఉదాహరించారు.

- అందరూ అంగీకరించాల్సిందే: అమిత్ షా

వక్ఫ్ బిల్లు విషయంలో దేశంలో గందరగోళం సృష్టించేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు. ముస్లింలను భయపెట్టి వారిని ఓటు బ్యాంకుగా మార్చుకున్నారని ఆయన దుయ్యబట్టారు. ఈ బిల్లు ముస్లింల మత సంబంధిత అంశాల్లో జోక్యం చేసుకుంటుందన్న ఆరోపణలను ఆయన ఖండించారు. భారత ప్రభుత్వం మరియు పార్లమెంటు చేస్తున్న చట్టాన్ని ప్రతి ఒక్కరూ అంగీకరించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. యూపీఏ నిర్ణయం వల్ల ఢిల్లీలోని ల్యూటెన్స్ జోన్‌లో కేవలం 25 రోజుల్లో 123 ఆస్తులు వక్ఫ్ ఆస్తులుగా మారిపోయాయని ఆయన తెలిపారు. ఇలాంటి అవకతవకలను సరిదిద్దడం, వక్ఫ్ భూములు మరియు ఆస్తుల నిర్వహణ పూర్తిగా ప్రజాస్వామికంగా మరియు పారదర్శకంగా జరిగేలా చూడటమే ఈ తాజా బిల్లు యొక్క ఉద్దేశ్యం అని ఆయన స్పష్టం చేశారు. ఓటు బ్యాంకు కోసం చట్టాలు చేయడం మోదీ ప్రభుత్వానికి అలవాటు లేదని ఆయన తేల్చిచెప్పారు. పౌరుల వ్యక్తిగత మరియు ప్రభుత్వ ఆస్తులన్నింటినీ పరిరక్షించడం తమ బాధ్యత అని ఆయన అన్నారు. కేవలం వక్ఫ్ ఆస్తి అని ప్రకటించినంత మాత్రాన ఎవరి భూమీ వక్ఫ్ భూమిగా మారకుండా తగిన రక్షణలను ఈ బిల్లు కల్పిస్తుందని ఆయన వివరించారు. అనంతరం బీజేపీతో పాటు విపక్షాల నుంచి పలువురు సభ్యులు అర్ధరాత్రి వరకు బిల్లుపై మాట్లాడారు. ఓటింగ్ ద్వారా బిల్లు ఆమోదం పొందిన తర్వాత విపక్షాలు ప్రతిపాదించిన అనేక సవరణలు ఒక్కొక్కటిగా వీగిపోయాయి. - చర్చకు రాహుల్ గైర్హాజరు కీలకమైన వక్ఫ్ (సవరణ) బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చకు .. ఓటింగ్‌కు విపక్ష నేత రాహుల్ గాంధీ హాజరు కాలేదు. ఆయన సోదరి , వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా బుధవారం సభకు రాలేదు. ఉదయం సభలో ఆయన పార్టీ ఎంపీలతో బిల్లుపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించినప్పటికీ, చర్చలో పాల్గొనరాదని రాహుల్ నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్‌కు కేటాయించిన సమయంలో గౌరవ్ గొగోయ్, ఇతర పార్టీ ఎంపీలు మాట్లాడారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


## ఎప్పుడొచ్చామా అన్నది ముఖ్యం కాదు... ప్రజలకు మంచి చేశామా లేదా అన్నది మాత్రమే ముఖ్యం

డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి (శాసనసభ్యులు కనిగిరి)



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): వర్షాభావ పరిస్థితులతో, వలసలతో, కరువు కాటకాలలో ముందుండే కనిగిరి ప్రాంతంలో పరిశ్రమలు రావడం ఎంతో శుభ సూచకం అని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పీసి పల్లి మండలం దివాకరపురంలో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇలాంటి సంబరాలు జరుగుతాయని, ఇంత భారీ ప్రాజెక్టులు వస్తాయని ఊహించలేదని, అడగకుండానే వరమిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రిలయన్స్ ప్రతినిధుల సహకారం జీవితంలో మరువనని అన్నారు. నా ఆశ శ్వాస ఒకటే అని అది కేవలం కనిగిరి ముఖ చిత్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు నడిపి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి తోడ్పడటమే అని అన్నారు. తను పుట్టి పెరిగిన ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా ముందుకు నడిపి రాష్ట్ర ప్రజలకు పరిచయం చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు అన్నారు

## బొదునంపల్లి లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన గ్రామ నాయకులు



కేశంపేట(నేటి శుభోదయ): కేశంపేట మండల పరిధిలోని బోదునంపల్లిగ్రామ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన పేదల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పేదల కొరకు హామీలను అమలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ వెంకటయ్య,ఎదిరే నాగేశ్వర్, పిప్పళ్ళ అశోక్ ఎదిరే వెంకటేష్, చాకలి నరసింహ, ఎదిరే శ్రీకాంత్, మెలిగిరి యాదయ్య పి చెన్నయ్య పి రాధాకృష్ణ, పి జగదీష్ బి యాదగిరి, ఎదిరే మల్లయ్య ఎన్నం రవీందర్ రెడ్డి, ఎదిరే మహేష్, గోరిగే కోటేశ్వర్, తర్రా హరేందర్, పిప్పళ్ళ శ్రీను, పిప్పల కిట్టు, పి శ్రీను, చాకలి మల్లేష్,

## దొడ్డి కొమురయ్య 98 వ, జయంతి ..

ఘనంగా నివాళులు అర్పించిన బోదునంపల్లి గ్రామ కురుమ సంఘం సభ్యులు..

దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం..



కేశంపేట్(నేటి శుభోదయ): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 98వ జయంతి సందర్భంగా కేశంపేట మండలం భోదునంపల్లి గ్రామంలో ఘనంగా కురుమ సంఘం మండల ఉపాధ్యక్షుడు పిప్పల శేఖర్ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య కురుమ జయంతి వేడుకలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిప్పళ్ళ శేఖర్ మాట్లాడుతూ... నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు, ఆత్మ గౌరవ పతాకను ఎగురవేసేందుకు ప్రాణాలను పణంగా పెట్టిన యోధుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన త్యాగాన్ని ఉద్యమ స్ఫూర్తిని తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పోరాడిన అమరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేమని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సర్పంచ్ నీల పాండు, పిప్పళ్ళ గణేష్,గోరిగే కోటేశ్వర్,ఎదిరే మహేష్, రాధాకృష్ణ, మల్లేష్, నర్సింహా, కుమార్, జగదీష్, రాజు, రాజు, రాములు, శ్రీను, నర్సింహా, కృష్ణయ్య, లక్ష్మయ్య, నర్సింహా, చెన్నయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి ఎస్ ఎగ్జామ్ లో శ్రీ చైతన్య బాలాజీ నగర్ విద్యార్థుల విజయకేతనం



రాథోడ్ (నేటి శుభోదయ)హైదరాబాద్, కూకట్ పల్లి, ఏప్రిల్ 03 :- శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ స్థాయిలో నిర్వహించిన ' ఐ ఎన్ టి ఎస్ ఓ లెవల్- 2 లో కూకట్పల్లి 1 (బాలాజీ నగర్) విద్యార్థులు తమ



ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సునీల మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగిన ఈ టెస్టుల్లో కే ధృతి గ్రాండ్ ప్రైజ్ గా( లాప్టాప్) , మొదటి బహుమతి గా భూక్యా భువనిక మరియు రోషిని,(టాబ్) సెకండ్ బహుమతి గా శ్రీ చరణ్ మరియు తేజస్విని, మూడో బహుమతి గా హత్విన్ సాయి(స్మార్ట్ వాచ్),నాలుగో బహుమతి గా జశ్విత మరియు మనోజ్ఞ(వాచ్) ,ఐదవ బహుమతి గా వెంకట శివ ఆదిత్య మరియు మనస్వి (బ్యాగ్), ఆరుగురు విద్యార్థులు స్పెషల్ బహుమతులు ,86 మంది విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులు మరియు మొత్తం 324 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్స్ , మెడల్స్.ఈ పరీక్ష యందు అర్హత సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. ఏజీఎం శివరామకృష్ణ , ఆర్ఐ పద్మజ,అకడమిక్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ , ప్రిన్సిపాల్ సునీల , డీన్ శ్రీనివాసరావు ,అసిస్టెంట్ డీన్ సైదులు , ఐపీఎల్ ఇంచార్జ్ కిరణ్ కుమార్,ఐకాన్ ఇంచార్జ్ దుర్గారావు , సి బ్యాచ్ ఇంచార్జ్ సంతోష్ మరియు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పామూరు సర్కిల్ ఆఫీస్ మరియు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, ఐపీఎస్

రోడ్డు సేఫ్టీ మరియు ట్రాఫిక్ నియమాలపై ఆటో డ్రైవర్స్, యజమానులు అవగాహన కలిగి ఉండాలి

ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలి

వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన పామూరు పోలీసులు

ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ (ప్రకాశం జిల్లా ఎస్పీ)




**(నేటి శుభోదయ):** కనిగిరి నియోజకవర్గం లోని పామూరు సర్కిల్ ఆఫీస్ మరియు స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు, పోలీస్ క్వార్టర్స్, పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.పెండింగ్ కేసులు



త్వరగా విచారించి పరిష్కరించాలన్నారు. రికార్డులు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించిన విధుల గురించి తెలుసుకొని, పనితీరు ఇంకా మెరుగు పరుచుకోవాలని సూచించారు.

### పోలీసుల సూచనలను పాటించండి, ప్రమాదాలకు దూరంగా ఉండండి

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా రోడ్డు భద్రతా మరియు ట్రాఫిక్ నియమాలపై పామూరు నగరంలోని ఆటో



డ్రైవర్స్ మరియు యజమానులకు బుధవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ అవగాహన కల్పించి వారికి పలు సూచనలు చేశారు. ఆటో డ్రైవర్ల ట్రాఫిక్ పరమైన సమస్యలు, అదేవిధంగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు.

### మద్యం, మత్తు పదార్థాలు సేవించి వాహనాలను నడిపితే కఠిన చర్యలు

ఆటో డ్రైవర్లు రోడ్డు సేఫ్టీ మరియు ట్రాఫిక్ రూల్స్ అవగాహనతో ఉండి రోడ్డు ట్రాఫిక్ సంజ్ఞలను పాటించాలన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, మన మీద కుటుంబం ఆధారపడి ఉంటుందని దృష్టిలో ఉంచుకొని ప్రతీ ఆటో డ్రైవరు రహదారి భద్రత నియమాలు పాటించాలి. రహదారి భద్రత మనందరి భాద్యత అని, రోడ్డు




ప్రమాదాల నివారణకు పోలీసుశాఖకు సహకరించాలని కోరారు. డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా, ఆటోల్లో ప్రయాణించే మహిళలు, పిల్లలు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా



లేదా ఇతర చట్టవ్యతిరేక/అసాంఘిక పనులకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### తల్లి జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుంది

హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని, వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని, కావున ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి రక్షణ కవచంలా హెల్మెట్ ఉంటుందని, తల్లి జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుందన్నారు. హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత మరియు మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలన్నారు. వారి కుటుంబసభ్యులు బైక్ మీద వెళ్లేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని వెళ్ళమని చెప్పాలని జిల్లా ఎస్పీ సూచించారు.

### డ్రగ్స్, గంజాయి, బెట్టింగు లకు దూరంగా ఉండాలి

మాదకద్రవ్యాల మత్తులో జీవితాలు పాడుచేసుకోవద్దని, డ్రగ్స్, గంజాయి మరియు తదితర మాదకద్రవ్యాలకు బానిసలై కొంత మంది యువత తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని, క్రికెట్ బెట్టింగ్, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలన్నారు. శక్తి యాప్ గురించి తెలియచేయాలని, గ్రామాలలో సిసి కెమెరాల యొక్క ప్రాముఖ్యత గురించి ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

### చలివేంద్రం ఏర్పాటు చేసిన పామూరు పోలీస్ అధికారులను అభినందించిన ఎస్పీ

వేసవి కాలం ఆరంభమై ఎండలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పాదచారులు, పట్టణ ప్రజలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారుల దాహం తీర్చేందుకు పామూరు పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రకాశం జిల్లా ఎస్పీ ప్రారంభించారు. పామూరు గోల్డ్ మర్చంట్ అసోషియషన్, కాలేజీ యాజమాన్యం మరియు హాస్పిటల్ వారు సీసీ కెమెరాలను పామూరు పట్టణంలో




ఏర్పాటు చేయుటకు అందచేశారు. పోలీస్ సిబ్బందికి విజయ్ మొబైల్ షాప్ వారు హెల్మెట్ లను అందచేశారు. జిల్లా ఎస్పీ వారిని అభినందించారు. జిల్లా ఎస్పీ వెంట కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, పామూరు సీఐ భీమా నాయక్, పామూరు ఎస్సై టి కిషోర్ బాబు,సియస్ పురం పురం ఎస్సై సుమన్ మరియు సిబ్బంది ఉన్నారు.

## ఎస్ పి ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ను సన్మానించిన అక్షర విద్యాసంస్థల కరస్పాండెంట్ కదిరి



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ల సందర్శనకు పామూరు విచ్చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ కు ఆయన చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సన్మానించిన అక్షర విద్యాసంస్థల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు. ఈ సందర్భంగా కదిరి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి శాంతి భద్రతల పరిరక్షణలో రాజి లేకుండా విధులు నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, మద్యం, గంజాయి, మత్తు పదార్థాల వినియోగంపై వాహనదారులను ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ దామోదర్ ఐపీఎస్ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు



## కాట్రగడ్డ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చుంచు కొండయ్య



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/ పామూరు): విజయవాడ లోని టిడిపి సీనియర్



నాయకులు కాట్రగడ్డ శ్రీనివాస రావు పుట్టినరోజు సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## కనులవిందుగా ద్రౌపది కళ్యాణం



పులిచెర్ల,ఏప్రిల్ 03 ,(నేటి శుభోదయ): - మండలంలోని కల్లూరు లో జరుగుతున్న మహాభారత యజ్ఞంను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. మహాభారత యజ్ఞంలో భాగంగా బుధవారం ద్రౌపది కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు వేద పండితులు ద్రౌపది కళ్యాణాన్ని నిర్వహించి కళ్యాణ ఘట్టాన్ని భక్తులకు వివరించారు ఉభయ దారులుగా .మాజీ సర్పంచ్ వెంకటరమణ,మునీశ్వర కుటుంబ సభ్యులు వ్యవహరించారు. పెద్ద ఎత్తున భక్తులు కళ్యాణాన్ని కనులారా వీక్షించి తన్మయత్నం చెందారు.

## చత్రపతి శివాజీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన జాజం శ్రీనివాసులు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): భరతమాత ముద్దుబిడ్డ, మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన హిందూ విరాట్ చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన పామూరు పట్టణ ఆరె మరాట సంఘం అధ్యక్షులు జాజం శ్రీనివాసులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ పేరు వింటే హైందవ జాతి పులకరిస్తుందని అన్నారు. అలాంటి వీరుడి ఆశయాలను, సిద్ధాంతాలను అనుసరించి ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దయుండే శివశంకర్, రామాంజనేయులు, శ్రీనివాసులు, జగదాభిమాల్యాద్రి పలువురు ఆరె మరాఠా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఎస్ పి ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ను సన్మానించిన బోయళ్ళ ,వరికూటి




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ల సందర్శనకు పామూరు విచ్చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ను శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి బోయళ్ళ నారాయణరెడ్డి, వరి కూటి చిరంజీవి, వరి కూటి హనుమంతరావు, తోటా రవికుమార్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి శాంతి భద్రతల పరిరక్షణలో రాజి లేకుండా విధులు నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, మద్యం, గంజాయి, మత్తు పదార్థాల వినియోగంపై వాహనదారులను ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ దామోదర్ ఐపీఎస్ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ




నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): పట్టణంలోని గోల్డెన్ బేకరీ ముస్తఫా కుమారుల అకికా వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు. చిన్నారులను ఆశీర్వదించిన వారిలో అబ్బూరి శేషయ్య, కావేరి రసూల్, తదితరులు ఉన్నారు

## ఎస్ పి ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ను సన్మానించిన కనిగిరి మాజీ ఏఎంసి వైస్ ఛైర్మన్ దర్శి రాము




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ల సందర్శనకు పామూరు విచ్చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ను శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించిన కనిగిరి మాజీ ఏఎంసి వైస్ చైర్మన్, దర్శి జువెలరీస్ అధినేత దర్శి రాము.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి శాంతి భద్రతల పరిరక్షణలో రాజి లేకుండా విధులు నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, మద్యం, గంజాయి, మత్తు పదార్థాల వినియోగంపై వాహనదారులను ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ దామోదర్ ఐపీఎస్ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ హాజీ గౌస్, వాయినేని రాఘవ, ఆర్ ఆర్ రఫీ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## పోమాల్ పల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ

### పంపిణి చేసిన కేశంపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అనుమగల్ల రమేష్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య యాదవ్

### పేదలకు గొప్ప వరం సన్న బియ్యం చరిత్రలో నిలిచిపోయే అంశం



కేశంపేట: (నేటి శుభోదయ): కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వడం తో గ్రామస్థులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో తెల్ల రేషన్కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకుంది. రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభం చేసింది. రాష్ట్ర జనాభాలో 85 శాతం మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ కింద నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయడం విశేషం. రాష్ట్రంలో ప్రజా పంపిణీ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయనున్నారు. కేశంపేట మండలం పోమాల్ పల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గురువారం ఉదయం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో గ్రామ డీలర్ కోకొల్ల వెంకటేష్, నాయకులు కర్ణకోట శ్రీనివాస్, రంగారెడ్డి, బండ శేఖర్, లింగం, మహేష్, జగన్, నిదుర%శీ% సన్నీ, రాము, చెన్నయ్య, రాజు, గ్రామ మహిళలు మాజీ డిప్యూటీ సర్పంచ్ పద్మ , బుర్రి పద్మ, శారదమ్మ,లింగమ్మ, జంగమ్మ, కృష్ణవేణి, బాలమణి, సుగుణ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ పి ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ను సన్మానించిన బైరెడ్డి, తడిక మళ్ళ, పోకా




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ల సందర్శనకు పామూరు విచ్చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ను శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించిన పామూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ బైరెడ్డి జయరామిరెడ్డి, కనిగిరి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు తడికమళ్ళ సుబ్బారావు, టిడిపి నాయకులు పోక నాయుడు బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి శాంతి భద్రతల పరిరక్షణలో రాజి లేకుండా విధులు నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, మద్యం, గంజాయి, మత్తు పదార్థాల వినియోగంపై వాహనదారులను ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ దామోదర్ ఐపీఎస్ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరాలకు ఆదర్శం

### -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 03, (నేటి శుభోదయ): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య చూపిన స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తుకు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని చెప్పారు. దొడ్డి కొమురయ్య 1927 లో ఉమ్మడి వరంగల్ జిల్లా కడివెండి గ్రామంలో గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించారని చెప్పారు. దొడ్డి కొమురయ్య ఒక మహోన్నత ఉద్యమానికి ఆద్యుడవడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక అని, భూమి, భుక్తి, విముక్తి పోరాట ఉద్యమంగా మారడానికి కొమురయ్య ప్రధాన కారణమని చెప్పారు. దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో చూపిన స్ఫూర్తిని కలెక్టర్ కొనియాడారు. తెలంగాణ ప్రజల కొరకు మహనీయుల చేసిన త్యాగాలు నేటి తరానికి తెలియచేసేందుకు ప్రభుత్వం ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాల ను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దొడ్డి కొమురయ్య స్ఫూర్తి ప్రతి ఒక్కరికి తెలియాలని, మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వారి స్ఫూర్తిని మనమంతా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిరా, కలెక్టరేట్ ఏవో రమాదేవి మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు, బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ చేయాలి

### మహిళలకు 2500 ఇవ్వాలి

### కొత్త పెన్షన్లు ఇవ్వాలి

### మడుపల్లి గోపాలరావు

### సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి.



రాథోడ్ (నేటి శుభోదయ)మధిర, ఏప్రిల్ 03 :- సిపిఎం పార్టీ మధిర పట్టణ మండల కమిటీల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మధిర తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి పడకంటి మురళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకై సిపిఎం పార్టీ పోరాడుతుందని అన్నారు. రైతులు 2 లక్షల రూపాయల రుణమాఫీ కాక పెట్టుబడికి సకాలంలో సహాయం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అప్పుల బాధతో రైతుల ఆత్మహత్యలు ఆగటం లేదని ఎలాంటి షరతులు లేకుండా



వెంటనే రెండు లక్షల రూపాయల రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలు పేద మహిళాలుకు 2500? ఇవ్వాలని కూలి భరోసా సంవత్సరానికి 12,000 ఇవ్వాలని. రైతులకు వ్యవసాయ కార్మికులకు 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, అర్హులందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్ లో వెంటనే విడుదల చేయాలని వృద్ధులకు ఒంటరి మహిళలకు నాలుగు వేల రూపాయల పెన్షన్లు అమలు చేయాలని వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్లు అందజేయాలని డిమాండ్ చేశారు. అతి తక్కువ వేతనాలతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్లకు పదివేల వేతనం,పెండింగ్ బిల్లులు వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మాట్లాడుతూ కమ్యూనిస్టులు మాత్రమే కూలీలు రైతుల సమస్యల పైన పేద ప్రజల సమస్యల పైన ఉద్యమాలు నిర్వహిస్తారని సమస్యల పరిష్కారం కావాలంటే పోరాటం తప్ప మరొక మార్గం లేదని అన్నారు. పార్టీ మండల పట్టణ కార్యదర్శులు మందా సైదులు పడకంటి మురళి పాపినేని రామ నరసయ్య మందడపు ఉపేంద్ర ఓట్ల




శంకర్రావు వడ్రానపు మధు గౌరరాజు ధనలక్ష్మి, చేయగొండి వెంకాయమ్మ పుచ్చకాయల కిషోర్ సాగి వెంకట రామ నాయుడు శ్రీరాములు దొంతి వీరాచారి అంకె శివయ్య కాలసాని కృష్ణ పార్టీ పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు.

# అంతర్గాం మండలంలో విస్తృతంగా పర్యటన

### గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు-

### గర్భిణీ స్త్రీల వివరాలను పకడ్బందీగా ట్రాకింగ్ చేయాలి

### ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





అంతర్గాం/పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్- 03 ( నేటిశుభోదయ దినపత్రిక): పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని గ్రామీణ



ప్రాంతాల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ అంతర్గాం మండలంలో విస్తృతంగా పర్యటించారు. అంతర్గం మండల రెవెన్యూ అధికారి కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాల ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,....రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆఫ్ లైన్ దరఖాస్తులను స్వీకరించాలని, వాటిని ఆన్ లైన్ లో పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి లేబర్ సంఖ్య పెంచాలని, కార్మికులకు ఉపాధి హామీ కూలీ వేతనాలు ఎటువంటి ఆలస్యం లేకుండా జమ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పై అధిక దృష్టి సాధించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీల వివరాలు ట్రాకింగ్ పకడ్బందీగా జరగాలని అన్నారు. 102 వాహనాలు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం గర్భిణీ స్త్రీలను చెకింగ్ కు తీసుకొని రావాలని అన్నారు. దయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ఉచిత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఔట్ పేషెంట్ సేవలు మరింత మెరుగయ్యేలా చూడాలని అన్నారు. ఆసుపత్రిలో మెడిసిన్ రీజిస్టర్ పక్కాగా మెయింటేన్ చేయాలని, వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ఎన్.సి.డి నిర్ధారణ సర్వే సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలు ఉండే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. తెలుగు ఆంగ్లం, చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని, చిన్న చిన్న గణిత లెక్కలు చేయాలని, ఆ దిశగా నూతన రీతిలో విద్యార్థులకు బోధన జరగాలని అన్నారు. మండలి రెవెన్యూ అధికారి కార్యాలయంలో రికార్డుల నిర్వహణ కట్టుదిట్టం చేయాలని అన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపిడిఓ వేణు మాధవ్, వైద్యాధికారి డాక్టర్ ఉదయ కిరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పారా లీగల్ వాలంటీర్లతో సమీక్షా సమావేశం

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 03, (నేటి శుభోదయ): పారాలీగల్ వాలంటీర్లతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి గురువారం సమీక్ష సమావేశంను నిర్వహించారు. మార్చి నెలకు సంబంధించి పారా లీగల్ వాలంటీర్స్ నిర్వహించిన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగ న్యాయ మూర్తి మాట్లాడుతూ సమాజంలో పారా లీగల్ వాలంటీర్ల బాధ్యత కీలకమని, న్యాయాన్ని మరింత చేరువ చేయడం కోసం తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని తెలిపారు. కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పిల్లల ఆశ్రమాలు మరియు వృద్ధాశ్రమాలను మరియు మానసిక వికాస కేంద్రాలలో క్లినిక్ ను ఏర్పాటు చేసి పారా లీగల్ వాలీంటర్లు అక్కడ సందర్శించి వారికి ఉన్న సమస్యలను తెలుసుకుంటూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం పాటుపడాలని అన్నారు. ఏదైనా న్యాయ సంబంధ అంశాలను ఉన్నట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొత్తగూడెం వారి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.పారా లీగల్ వాలంటీర్స్ ప్రజలకు వారధిగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎస్ పి ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ను సన్మానించిన మెంటా, ఉప్పలపాటి, బండ్ల, వెంగల్ శెట్టి




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ల సందర్శనకు పామూరు విచ్చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ను శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించిన టిడిపి నాయకులు వెంటా నరసింహారావు, ఉప్పలపాటి హరిబాబు, బండ్ల నారాయణ, వెంగల్ శెట్టి బాబురావు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి శాంతి భద్రతల పరిరక్షణలో రాజి లేకుండా విధులు నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, మద్యం, గంజాయి, మత్తు పదార్థాల వినియోగంపై వాహనదారులను ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ దామోదర్ ఐపీఎస్ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## కనిగిరి డి.ఎస్.పి ని సన్మానించిన గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ల సందర్శనకు పామూరు విచ్చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ను, కనిగిరి డిఎస్పి ఈశ్వర్ సాయి యశ్వంత్ లను శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించిన పామూరు గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి శాంతి భద్రతల పరిరక్షణలో రాజి లేకుండా విధులు నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, మద్యం, గంజాయి, మత్తు పదార్థాల వినియోగంపై వాహనదారులను ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ దామోదర్ ఐపీఎస్, డి.ఎస్.పి సాయి ఈశ్వర యశ్వంత్ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జి రామారావు, గుత్తి రాజా, ఏల్చూరి రవి, బొంతల సుధీర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రామనవమి, పట్టాభిషేక మహోత్సవానికి విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు

### ఎస్పీ రోహిత్ రాజు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 03, (నేటి శుభోదయ): ఈ నెల 6 మరియు 7 తారీఖులలో భద్రాచలంలో జరగనున్న శ్రీరామనవమి మరియు పట్టాభిషేక మహోత్సవానికి ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఇందులో భాగంగానే పార్కింగ్ స్థలాలు,కళ్యాణ మంటపం, సెక్టార్లు మరియు లడ్డూ,తలంబ్రాల కౌంటర్ల వద్దకు భక్తులు సులభంగా కనుగొని అక్కడికి చేరుకునే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక "క్యూ ఆర్" కోడ్ ను మరియు ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు. %ట్ట్రజూం://ఎట్టుఎతీుఎట్టుశ్రీుఏ.అవ్శ్రీఱటఎ.ఖజూజూ% ఆన్లైన్ లింకు ద్వారా నవమి మరియు పట్టాభిషేక మహోత్సవ తేదీలలో భద్రాచలంలో భక్తులు సులభంగా వారు చేరుకోవాల్సిన స్థలాలకు చేరుకోవచ్చునని తెలిపారు.అదేవిధంగా సుమారుగా 2000 మంది పోలీసుల తో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు.కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు వారికి సహకరించగలరని కోరారు.అదే విధంగా ఆ రెండు రోజులు పాటు భక్తులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసు వారు విధించే ఆంక్షలకు భద్రాచలం పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

### నేడు మంథని నియోజకవర్గం లో

# మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన



మంథని,ఏప్రిల్ -03, నేటి శుభోదయ దినపత్రిక: మంథని నియోజకవర్గం లో ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శుక్రవారం ( 04.04.25) మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 5 మండలకు (కాటారం,మహాముత్తారం, మలహర్ రావు,మహాదేవ్ పూర్, పలిమెలకు) సంబంధించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బీఎల్ఎం గార్డెన్స్ కాటారంలో మంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 4 మండలకు (మంథని,రామగిరి,ముత్తారం, కమాన్పూర్,పాలకుర్తి 4 గ్రామాలకు) సంబంధించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంథని పట్టణం లోని శివ కిరణ్ గార్డెన్స్ లో మంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు.

# సాయినాధుని సన్నిధిలో దారపనేని



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ వరికుంటపాడు గ్రామంలో వెలసివున్న శ్రీ సాయిబాబా దేవస్థానంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం చైత్రమాసం షష్టి గురువారం సందర్భాన్ని పురస్కరించుకొని సాయిబాబా ను దారపనేని దర్శించుకున్నారు. గురువారం బాబా దర్శనం తో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులకు అపారమైన నమ్మకం అన్నారు. దేవస్థానం ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందజేసి, బాబా తీర్థ ప్రసాదాలు దారపనేని కి అందజేశారు.

## ఈ నెల 5 న రవిస్ బ్రిలియంట్ లో 'స్పేస్ ఎక్స్ పో'

రాజేంద్రనగర్,నేటి శుభోదయ దినపత్రిక: భారత అంతరిక్ష పరిశోధ సంస్థ నేతృత్వంలోని జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్ మరియు కెఐ ల్యాబ్ సహకారంతో కాటేదాన్ శాంతినగర్ లోని రవిస్ బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో ఈనెల 5వ తేదీన 'స్పేస్ ఎక్స్ పో' నిర్వహిస్తున్న ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎస్.ఆర్. రజినీకాంత్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగే ఈ ఎక్స్ పో లో విద్యార్థులకు పరిశోధనల నమూనాల తయారీకి కావలసిన అద్భుతమైన అనుభవం లభించనుందన్నారు. విద్యార్థుల్లో సామాజిక మరియు ఆర్థిక సమస్యల పరిష్కారాలను చూపే ఆలోచనల దిశగా ప్రదర్శన ఉంటుందన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి కె. శంకర్ రాథోడ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి తదితరులు హాజరవుతారని రజినీకాంత్ తెలిపారు.

# రాజేంద్రనగర్ లో భారీగా వర్షం...

### తడిసి ముద్దైయిన రోడ్లు, విద్యుత్ అంతరాయం, భారీగా ట్రాఫిక్ జాం.



రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏప్రిల్ 3(నేటి శుభోదయ)రాజేంద్రనగర్ నియోజకవర్గంలో గురువారం సాయంకాలం వర్షం దంచి కొట్టింది. ఇదురా కాలితో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. వర్షం కారణంగా పలుప్రాంతాలలో, కాలనీలలో చెట్లు నెలకొరిగాయి. నాలుగు గంటలనుంచి అరుగంటల వరకు ఏడతేరిపి లేకుండా ఎకదాటిగా కురిసిన వానకు ఆరంఘర్, మైలర్ దేవ్ పల్లి, ఉడేం గడ్డ, అత్తాపూర్, రాజేంద్రనగర్ నగర్, మణికొండ, గండిపేట, శంషాబాద్, గగన్ పహాడ్, కాటేదాన్, దుర్గ నగర్ చౌరస్తాల్లో వర్షం కారణంగా, ట్రాఫిక్ సిగ్నల్ పనిచేయని కారణంగా భారీ ట్రాఫిక్ స్తంభించి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.పలుకాలనీలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు వర్షం నీటితో ఇబ్బందులు పడ్డారు.డ్రైనేజి వ్యవస్థలు సరిగా లేనికరణంగా లోతట్టు ప్రాంతాల ఇళ్లలోకి వర్షం నీరు చేరి అవస్థలు పడాల్సివచ్చింది.ఆకస్మాత్తుగా వర్షం కురియడంతో పాలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. మరికొన్ని ప్రాంతాల్లో విద్యుత్ అధికారులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.ఎండాకాలంతో నెలరోజులనుంచి అవస్థలు పడుతున్న నియోజకవర్గం ప్రజలు వర్షం కురియడంతో వాతావరణం కాస్త చల్లభడగా వర్షాన్ని సంతోషంతో అశ్వధించారు.

## సోనియా - రాహుల్ గాంధీ లను కలుసుకున్న టీ కాంగ్రెస్ నేతలు

### సోనియా, రాహుల్ గాంధీ లను కలిసిన రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్ర నగర్ ప్రతినిధి. ఏప్రిల్ 3(నేటి శుభోదయ) కాంగ్రెస్ అధినేతలు సోనియాగాంధీ రాహుల్ గాంధీ లను గురువారం టీ కాంగ్రెస్ నేతలు ప్రత్యేకంగా కలుసుకున్నారు. టీ కాంగ్రెస్ నేతల ఢిల్లీ పర్యటనలో భాగంగా ఈరోజు ఉదయం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ లను కలిసి పలకరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కొండా సురేఖ లతో పాటు రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తదితర ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా రాహుల్ గాంధీ సోనియా గాంధీలు తెలంగాణ అభివృద్ధిపై అడిగి తెలుసుకున్నారు. బిసి పోరుబాట సందర్భంగా ఢిల్లీకి వచ్చిన నేపథ్యంలో పలు నేతలను కలుసుకున్నట్టు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.

## నేడు మహేంద్ర ట్యూటోరియల్ 15వ వార్షికోత్సవం



రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏప్రిల్3(నేటి శుభోదయ)రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్ దేవ్ పల్లి డివిజన్, బాబుల్ రెడ్డి నగర్ లో ని మహేంద్ర ట్యూటోరియల్ 15వ వార్షికోత్సవం కార్యక్రమం ఈ నెల 4వ తేదీన సాయంత్రం 6 గంటలకు జరుపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా, మహేంద్ర ట్యూటోరియల్ డైరెక్టర్ మహేందర్ ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ వేడుకకు రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామిని, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి ని ఆత్మీయంగా ప్రత్యేక ఆహ్వానితుడిగా ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ, మహేంద్ర ట్యూటోరియల్ 15వ వార్షికోత్సవానికి తమను ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ట్యూటోరియల్ ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి జీవితాల్లో వెలుగులు నింపిందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఈ సంస్థ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మహేంద్ర ట్యూటోరియల్ డైరెక్టర్ మహేందర్ మాట్లాడుతూ, తమ సంస్థ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రయాణంలో తమకు సహకరించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి తమ సంస్థ కృషి చేస్తుందని చెప్పారు. అలాగే, ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏర్వ కుమారస్వామి, రమేష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి రాక తమకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందని అన్నారు.ఇంకా, మహేందర్ మాట్లాడుతూ, తమ ట్యూటోరియల్ విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలే కాకుండా, వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో తమ సంస్థ పాత్ర ఉంటుందని అన్నారు.

### పలువురు నేతలకు జై భీమ్ జై రామ్ జయంతి

# ఉత్సవ కమిటీ-2025 ఆహ్వానం



రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏప్రిల్ 3(నేటి శుభోదయ): మహనీయుల జయంతి ఉత్సవాలకు హాజరుకావ్వాలని రాజేంద్రనగర్ మాజీ కౌన్సిలర్ కొరని దయానంద్ (డేవిడ్ ) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి ఇతర నేతలకు ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్ల కాడి సూర్యం ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఉత్సవాల నిర్వహణ కోసం తమ వంతు సంపూర్ణ సపోర్టు ఉంటుందని కోరిన దయానంద్ సామా ఇంద్రపాల్ రెడ్డిలు ఈ సందర్భంగా కమిటీకి హామీ ఇచ్చారు. డా"బాబు జాగ్జీవన్ రామ్ మరియు డా"బి.ఆర్.అంబేద్కర్ గార్ల జయంతి ఉత్సవాలకు ఆహ్వానించిన జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆహ్వాన పత్రికలు అందజేసిన వారిలో కమిటీప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగాలారం శ్రీనివాస్, ఆహ్వానించిన వారిలో మహనీయుల జయంతి ఉత్సవాల వ్యవస్థపాక అధ్యక్షులు శ్రీ పోయిల జీవన్ దాస్,ఎమ్.ఆర్.పి.ఎస్ జాతీయ నాయకులు శ్రీ వనం నర్సింహా మాదిగ,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ శ్రీ మాద్దిలేటి మాదిగ,గడ్డం సామెల్,మాజీ



అధ్యక్షులు గోల్కొండ రాజ్ కుమార్,పంభాల రాజు,ఎడ్లకాడి చంద్ర శేఖర్,బర్ల సుమన్,కవ్వగూడెం గౌతమ్ బండారి సుదర్శన్, కోదూరి రాజు,తదితరులు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా దొడ్డి కొమరయ్య 98వ జయంతివేడుకలు.

### నివాళులు అర్పించిన మాజీ కౌన్సిలర్ వెంకటేష్ కురుమ.



రాజేంద్రనగర్,శంషాబాద్,ప్రతినిధి. ఏప్రిల్ 3(నేటి శుభోదయ): మై లార్ దేవ్ పల్లి డివిజన్ లోని బాబుల్ రెడ్డి నగర్ లో హైదరాబాద్ పాలమూరు కురువ సంఘం కార్యాలయంలో సంఘం వ్యవస్థాపకులు కొల్లంపల్లి శ్రీనివాస్ ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య 98వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం సభ్యులు, ప్రముఖ నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ పాలమూరు కురువ సంగం జంట నగరాల అధ్యక్షులు మాజీ కౌన్సిలర్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ కురుమ మాట్లాడుతూ..... దొడ్డి కొమరయ్య, శోషిత వర్గాల హక్కుల కోసం పోరాడిన మహా వీరుడు. ఆయన త్యాగాలను గుర్తుచేసుకుంటూ, సమాజంలో సమానత్వం, న్యాయం, ఐక్యత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



ప్రముఖులు, సంఘం పెద్దలు, పాలమూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జట్రం కృష్ణ మాట్లాడుతూ యువత పాల్గొని దొడ్డి కొమరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో%న్రూఖూ% కార్యదర్శి రామ్ చందర్ ఉప్పల్ శ్రీను మల్లేష్ అశోక్ కుమార్ రాజ్ కుమార్ ప్రవీణ్ సన్నీ ఆనంద్ రఘు రవి శేఖర్ శంకర్ శ్రీశైలం సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీ ప్రజల సమస్యలు తెలుసుకోవడంలో బి ఆర్ఎస్ నేతల బిజీబిజీ....



గండిపేట ప్రతినిధి. ఏప్రిల్ 3(నేటి శుభోదయ) గండిపేట మండలం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు బిజీ బిజీగా ఉంటున్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ లో భాగంగా గురువారం రోజున బీ.ఆర్.ఎస్ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం సాయిరాం కాలనీలో సందర్శించడం జరిగినదనీ అప్పుడు స్థానిక ప్రజలు వారి ఇతిబాదలు తెలియచేస్తూ అన్ని కాలనీలకు సంబంధించిన డ్రైనేజ్ మొత్తంగా వచ్చి సాయిరామ్ కాలనీ వద్ద కలుసుకొని ముందుకు సాగుతున్నందు వలన ప్రతీ ఇంటి వారు వారం వారం పని కట్టుకొని డ్రైనేజ్ క్లీన్ చేయించు కొవలసి వస్తున్నదని వాపోయారు. వీధి దీపాలు గత చాలా రోజులుగా వెలుగడం లేదని పర్యవసానంగా వయోజనులు చీకట్లో క్రింద పడడం కూడా జరిగినవని, ఈ విషయమై విద్యుత్శక్తి అధికారులకు ఎన్నోసార్లు పిర్యాదు చేసినను ప్రయోజనం లేదని తెలియ జేసినారు. వీధి కుక్కల బెడద తీవ్రంగా ఎదుర్కుంటున్నామని ఆ విషయమై నేడు పసి బాలికపై వీధి కుక్కలు దాడి చేయబోగా ప్రత్యక్షంగా చూడడం బాలికను కాపాడడం జరిగినదనీ తెలియ జేశారు.ఎండా కాలం రాక ముందు నుండే నీటి ఎద్దడి మొదలైందని, వేళా పాలా లేకుండా కేవలం అరగంట సేపు మాత్రమే మంచి నీటి సరఫరా అవుతుందని స్థానిక ప్రజలు తెలిపారు.మున్సిపల్ అధికారులు వీదులను శుభ్ర పరచడానికి సఫాయి



కర్మచారులను వారం రోజులకు ఒక మారు పంపడం వలన వీధి మొత్తంగా చెత్తతో నిండి ఉంటున్నదని అన్నారు. ఎగుడు దిగుడు రహదారులతో ద్విచక్ర వాహన దారులు ఢీకొట్టుకుంటున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి స్థానికుల మొర ఆలకించి ప్రజా సౌకర్యార్థం పనులు సక్రమముగా చేయాలని బీ.ఆర్.ఎస్ నాయకులు గుట్టమీది నరేందర్, బుద్ధోలు బాబు, మల్యాద్రి నాయుడు, శ్రీనివాస్ చారి, సంఘం శ్రీకాంత్, కిరణ్ యాలాల, బండమీది మల్లేష్, భాను చందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, చెరుకూరి బాలాజీ, రమణ మూర్తి, రాజు, మహేష్ తది తరులు డిమాండ్ చేస్తూన్నారు.

## ఆర్ జి -3 జిఎం కి సివిల్ కాంట్రాక్టర్స్ సన్మానం



(నేటి శుభోదయ) పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:రామగిరి,సెంటినరీ కాలనీ: రామగుండం-3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు కి ఆర్జి-3 సివిల్ కాంట్రాక్ట్ అసోసియేషన్ గురువారం ఘనంగా సన్మానించారు. కాంట్రాక్ట్ కార్మికులు ఒకరోజు విధులకు హాజరు కాకపోతే 720 రూపాయల పెనాల్టీ కాంట్రాక్టర్ బిల్లులో నుండి రికవరీ విషయమై పలుమార్లు విన్నవించగా జిఎం సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పెనాల్టీ సిస్టం 25% సర్క్యులర్ జారీ అయ్యేందుకు సహకరించినందుకు ఆర్జి-3 కాంట్రాక్టర్స్ జిఎం కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్స్ వనం రామచంద్రరావు, టి కృష్ణ, జి ఓదెలు, బి సారయ్య, ఎన్ శంకర్, ఎన్ సమ్మయ్య, కే శ్రీనివాస్, సిహెచ్ స్వామి, ఎన్ శ్రీనివాస్, కే అశోక్ , వెంకన్న,మోహన్,పాల్గొన్నారు.

### నాడు ఎందరో అధికారులకు ఆదిత్యం ఇచ్చింది...

# నేడు ఎందుకు అనాధగా మిగిలింది...?

### అలనా పాలనాలేని పంచాయతీ రాజ్ అతిథిగృహం



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని కనిగిరి రోడ్డు నందుగల పంచాయతీ రాజ్ అతిథి గృహం (ఇంజనీరింగ్ విభాగం) ఆలనా పాలనా లేక అనాధగా మిగిలిందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. గతంలో ఎంతోమంది పంచాయతీ అధికారులకు ఆతిథ్యం ఇచ్చిన పంచాయతీరాజ్ అతిధి గృహం నేడు అనాధగా మిగిలిందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ప్రధానమైన రోడ్లో ఉన్న కూడా గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం వల్ల బిల్డింగ్ పూర్తిగా పాడు బడి పోవడం జరిగింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సత్వర చర్యలు తీసుకుంటే పంచాయితీకి భారీగా బాడుగలు వచ్చే అవకాశం ఉంది. కాని పంచాయతీ అధికారులు ఏమాత్రం స్పందిస్తారో వేచి చూద్దాం

## ఎస్ఈ గా పదోన్నతి పొందిన అధికారికి కాంట్రాక్టర్స్ సన్మానం

### పదోన్నతి పొందిన పెద్దడ రాజేంద్రప్రసాద్



(నేటి శుభోదయ) పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: రామగిరి, సెంటినరీ కాలనీ : రామగుండం 3 సివిల్ విభాగంలో డివై ఎస్ ఈ. గా పనిచేస్తున్న పెద్దడ రాజేంద్రప్రసాద్ కు (ఎస్.ఈ) గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆర్జి-3 కాంట్రాక్టర్స్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి సాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్స్ వనం రామచంద్రరావు, టి కృష్ణ, జి ఓదెలు, బి సారయ్య, ఎన్ సమ్మయ్య, ఎన్.శంకర్, ఈ ఓదెలు, బాబురావు, మాటేటి మధునయ్య,కే శ్రీనివాస్, బషీర్, ఎన్ శ్రీనివాస్, సిహెచ్ స్వామి, కే అశోక్,పి రమేష్, వై కుమారస్వామి, పాల్గొన్నారు.

# కార్యకర్త కష్టం తన కష్టంగా భావిస్తున్న దద్దాల



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలు ఇబ్బందులలో ఉన్నారని విషయం తెలిసిన మరుక్షణమే స్పందిస్తున్న కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలు ప్రకాశం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కనిగిరి నియోజకవర్గం వైసీపీ సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు సతీమణి గురించి విషయం తెలిసిన వెంటనే ఫోన్లో పరామర్శించి ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకొని అన్ని విధాలుగా మీకు అండగా ఉంటానని మర్రి రాజుకు ఆర్థికంగా భరోసా కల్పించి ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఈ సందర్భంగా మర్రి రాజు మాట్లాడుతూ అన్ని వేళల, అన్ని విధాలుగా నాకు అండగా నిలుస్తున్న మా ప్రియతమ నేత దద్దాల నారాయణ అన్నకు కృతజ్ఞతలు తెలుపుతూ,అన్నకు జీవితాంతం రుణపడి ఉంటానని, అన్న గెలుపు కోసం నా శక్తికి మించి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నానని అన్నారు.

## సేవ కార్యక్రమాలు అంటేనే పల్లె బ్రదర్స్ గుర్తొస్తారు

### మండలంలోసేవా కార్యక్రమాలకు మారుపేరు పల్లె బ్రదర్స్



కేశంపేట(నేటి శుభోదయ): కేశంపేట్ మండల కేంద్రంలో కీర్తిశేషులు శ్రీమతి పల్లె పద్మమ్మ-వెంకటయ్య(కొండారెడ్డిపల్లి సర్పంచ్ గార్ల జ్ఞాపకార్ధంగా కేశంపేట కేంద్రంలో చలివేంద్రం ప్రారంభించిన పల్లె ఆనంద్ కుమార్ ప్రారంభించడం జరిగింది.ఎండాకాలంలో మండల ప్రజలకు చల్లని నీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించడం చాలా సంతోషం అని మండల ప్రజలు అభినందిస్తున్నారు. మండలం లో ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేయడం పలువురు అభినందిస్తున్నారు. పల్లె ఆనంద్ కుమార్ మండల పరిధిలో గ్రామాలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తారని కోరుకుంటున్న ప్రజలు. అదేవిధంగా కేశంపేట్ మండల ప్రజలు నిజంగా చాలా అదృష్టవంతులు ఎండాకాలంలో ప్రజల దాహం తీర్చేందుకు ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసినట్టుగానే ఈ సంవత్సరం కూడా ఏర్పాటు చేయడం జరిగింది ప్రజలు సహకరించాలనికోరడం జరిగింది. పల్లె ఆనంద్ కుమార్ మాట్లాడుతూ... మా అమ్మ నాన్నల పేర్ల మీద ప్రతి సంవత్సరం నిర్వహించినట్లు ఈ సంవత్సరం కూడా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది కేశంపేట మండలానికి వచ్చే ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగం పంచుకోవాలని కోరుతున్నాను అని అన్నారు, ప్రజల సహకారంతో మన మండలంలో మరెఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని ప్రజలందరూ అందులో భాగస్వాములు కావాలని మండల ప్రజలను ఆయన కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో %ఎతీశీ% ఆజాం అలీ ,%ఎజూ౹శీ%, రవిచంద్ర కుమార్ రెడ్డి మాజీ %ఓజ్ౕ౩%, విశాల శ్రావణ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం,రాములు,నర్సింలు,మల్లేష్,అనసూయ,సంతోష్,సురేష్ రెడ్డి,శ్రావణ్ రెడ్డి,నాగేష్,పాల్గొన్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మే అధికారం ఎవరికి లేదు

### సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది

### విద్యార్థులపై లాటిచార్జి అమానుషం... మొలమూరి శ్రీనివాస్



(నేటి శుభోదయ) పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి: రామగిరి: సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప దెబ్బ లాంటిది అని బిజెపి నాయకులు మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు మొలమూరి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మే హక్కు ఎవరికీ లేదు రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని అమ్మాలని చూస్తే బాగుండదని సుప్రీంకోర్టు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలైనా ఇచ్చిన హామీలు నెరవేర్చక ఇంకా యూనివర్సిటీ భూముల అమ్మాలని చూస్తుందని అన్నారు.భూముల అమ్మ వద్దని, హెచ్ సి యూ విద్యార్థులు ఆందోళన చేస్తే వారితో మాట్లాడకుండా వారిపైన లాటి చార్జి చేయించినా ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరం ఎలాగైనా అధికారంలోకి రావాలని ఇష్టారాజ్యంగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఓడ ఎక్కేదాకా ఓడ మల్లన్న ఓడ దిగాక బోడ మల్లన్న అన్నట్టుందన్నారు. ప్రజల విశ్వాసాన్ని కోలిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా భూముల జోలికి పోకుండా అభివృద్ధి ఎలా చేయాలి అని ఆలోచన చేసుకోవాలని సూచించారు.

# డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని అభినందించిన పాలపర్తి వెంకటేశ్వర్లు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/ పామూరు) : కనిగిరి నియోజకవర్గం లో భారీ రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేసి, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ బాబు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా సీనియర్ టిడిపి నాయకులు పాలపర్తి వెంకటేశ్వర్లు డాక్టర్ ఉగ్ర ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ తన ఆహ్వానాన్ని స్వీకరించి సుమారు 15 వేలమందికి పైగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన టిడిపి బిజెపి జనసేన నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు

# వక్స్ బోర్డ్ బిల్లు సవరణ ఆమోదం

జెపిసి సభ్యులు డీకే అరుణమ్మకు ధన్యవాదాలు.



భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి

కేశంపేట(నేటి శుభోదయ): భారత ప్రధాని నరేంద్ర మోడీ మరియు జెపిసి కమిటీ సభ్యులు మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ.. భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వక్స్ బోర్డ్ బిల్లు సవరణ ఆమోదం ఎంతో ఆనందనియమని వ్యక్తం చేశారు. భారతదేశంలో ప్రభుత్వ భూముల కన్నా వక్స్ బోర్డ్ భూములు మూడో స్థానంలో ఉందని ఆ భూములను కొంతమంది మైనార్టీ పెద్దలు మాత్రమే అనుభవిస్తున్నారని, బీద మైనార్టీలకు అన్యాయం జరుగుతూ వస్తుందని ఈ సవరణతో బీద మైనారిటీలకు కూడా న్యాయం జరుగుతుందని వ్యక్తం చేశారు. భారతదేశంలో ఒకే న్యాయం అనే చట్టాన్ని విరుద్ధంగా బక్స్ బోర్డ్ వారికి అనుకూలంగా ఉన్నది. అప్పటి రాజకీయ స్వార్థాలకు అనుకూలంగా మైనార్టీలకు ప్రత్యేకమైన హెూదా ఇవ్వడం ఎంతో దురదృష్టం. ఈ సవరణతో ప్రజలందరూ సంబరాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పేద ప్రజల పక్షపాతి కాంగ్రేస్ ప్రభుత్వం

ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం.

ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వం ఉద్దేశం



కేశంపేట(నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్దవేల్లి గ్రామంలో తహసిల్దార్ ఆజాం అలీ, మండల పార్టీ అధ్యక్షుడు గుండ వీరేశం , షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను ప్రారంభించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని



గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. పేద ప్రజలు గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం అన్నారు.ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం మన ప్రభుత్వం ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ విజయ్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు, కొత్త శ్రీశైలం, మాజీ డిప్యూటీ సర్పంచ్ కాజా పాషా , దిద్దెల జంగయ్య, దిద్దెల ముత్యాలు ,బడుక మల్లయ్య ,కె.రాజేందర్, చాకలి శేఖర్,మునీర్,వీరాస్వామి,ఆకుల రామకృష్ణ, చాకలి శ్రీను,యం మధు, రొయ్యల జగేష్ , మారేడు నరసింహ, మహిళ కాంగ్రెస్ సభ్యురాలు పట్నం అరుణ, పట్నం జంగయ్య ,అజహర్ , చౌకోద్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాత్రికేయులందరు కలిసి కట్టుగా ఉండాలి




మంథని, ఏప్రిల్-03( నేటిశుభోదయ దినపత్రిక): మంథని డివిజన్ లోని నాలుగు మండలాలకు సంబంధించిన పాత్రికేయులని కలుపుకొని డివిజన్ ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. డివిజన్ లో ఉన్న పాత్రికేయుల యొక్క సమస్యలు హక్కులను సాధించకోవడనికి పాటు పడుతుంది.అదే విధంగా ప్రెస్ క్లబ్ అందరికి ఆదర్శంగా ఉంటుందని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్ అన్నారు. గురువారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్ అధ్యక్షతన సభ్యులందరితో కలిసి ప్రెస్ క్లబ్ లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.డివిజన్ లో ఉన్నటువంటి పాత్రికేయులు అందరి కోరిక మేరకు ఈ డివిజన్ క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. త్వరలోనే ప్రెస్ క్లబ్ అధికారంగా ప్రారంభోత్సవం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు మహావాది సతీష్ కుమార్ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం స్వీకరించారు.సభ్యత్వ రసీదును అందించారు.ఈ సందర్భంగా సతీష్ కు సభ్యులు శు భాకాంక్షలు తెలిపారు. సహాయ కార్యదర్శి మాదరబోయిన కిషన్,పాత్రికేయులు చిలివేరి మహేందర్, పి ఎస్ అశోకన్, రామడుగు శ్రీనివాస్, చేరాల రవీందర్, మాదేశీ శ్రవణ్, నాంపల్లి శ్రీనివాస్, సుభాన్, శంకర్, దాసరి రమేష్, మంథని లక్ష్మన్,అసంపల్లి స్వామి తో పాటు పాత్రికేయులు పాల్గొన్నారు.

# సిఎన్ఆర్ కళాశాలలో జాబ్ మేళా



పులిచెర్ల,ఏప్రిల్ 03 ,(నేటి శుభోదయ)- పీలేరులోని సిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో మద్రాసు కు చెందిన ఏ ఆర్ కె హెచ్ ఆర్ సొల్యూషన్స్ అండ్ సర్వీసెస్ వారు గురువారం నిర్వహించిన జాబ్ మేళాలో 48 మంది పాల్గొనగా వివిధ దశలలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో 29మంది ఎంపికైనట్లు సిఎన్ఆర్ కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఎన్నికైన అభ్యర్థులకు హెచ్ ఆర్ మేనేజర్ కుసుమ మరియు సురేష్ కుమార్ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఎంపికైన అభ్యర్థులకు రెండు లక్షల వార్షిక వేతనం అందుతుంది. ఈ కార్యక్రమంలో సిఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లావణ్య,అధ్యాపకులు పాల్గొని ఉద్యోగాలకు ఎన్నికైన అభ్యర్థులను అభినందించారు.

# కంచిలోని బంగారు, వెండి బల్లి వెనక ఉన్న రహస్యం ఏంటి..!!



పులిచెర్ల,ఏప్రిల్ 03 ,(నేటి శుభోదయ : యశ్వంత్ రెడ్డి)- బల్లి మనపై పడిందంటే ఏదోగా వుంటుంది. ఒళ్లు జలదరిస్తుంది. బల్లులంటే భయపడే వారు చాల మందే ఉన్నారు. ప్రతి ఇంట్లో బల్లులు వుంటాయి. బల్లులు సాధారణంగా ఇళ్లలో వుంటాయి. ఇంట్లో లైట్ల వద్ద తిరిగే పురుగులను తిని బతుకుతుంటాయి. బల్లి గురించి చాల అపోహలున్నాయి. ఇది విష పురుగు అని. అంటే అది కరవదు గాని అది ఇళ్లలో తిరుగుతుంటుంది కనుక అది ఏదేని ఆహార పదార్థాలలో పడితే దాన్ని తిన్న వారు మరణిస్తారని ప్రజల్లో ఒక అపోహ వున్నది. అదే విధంగా బల్లి మన శరీరంపై ఏబాగాన పడితే దానికి ఫలితమేమిటి తెలుసుకునే బల్లి శాస్త్రము కూడా ఉన్నది. కంచి కామాక్షి అమ్మవారి ఆలయంలో వున్న బంగారు బల్లిని ముట్టుకున్న వారికి బల్లి వారి దేహంపై ఎక్కడ పడినా దుష్ఫలితం వుండదని ఒక నమ్మకం. అదే విదంగా బల్లి శరీరం మీద పడిన వారు..... కంచిలోని బంగారు బల్లిని ముట్టుకొని వచ్చిన వారి పాదాలకు నమస్కారము చేస్తే బల్లి పడిన దుష్ఫలితం వుండదని కూడ ప్రజల్లో మరో నమ్మకం కూడా ఉన్నది. మనమేదన్నా తలుచు కుంటున్నప్పుడు బల్లి పలికితే అది నిజమవుతుందని కూడ నమ్ముతారు. అది పలికి నపుడు "క్రిష్ణ... క్రిష్ణ " అని అంటారు. చాలా గుడుల గోడల మీద బల్లుల చిత్రాలున్నాయి. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం మీ ఇంట్లో తూర్పు దిశ నుంచి బల్లి శబ్ధం చేస్తే రాహు గ్రహ ప్రభావమని అర్థం చేసుకోవాలి. తూర్పు వైపు బల్లి శబ్ధం చేస్తే అనూహ్య భయాలు, అశుభ వార్తలను ముందుగానే మనకు తెలియజేస్తున్నట్లు అర్థమని జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు. బంగారు బల్లి అంటేనే తమిళనాడులోని కాంచీపురం కామాక్షి ఆలయం గుర్తుకొస్తుంది. అక్కడి ఆలయంలో బంగారు తొడుగులతో ఏర్పాటుచేసిన బల్లిని తాకితే సకల దోషాలు తొలగి పుణ్యం సిద్ధిస్తుందని భక్తుల విశ్వాసం. కంచి బంగారు, వెండి బల్లి గురించి పురాణగాధ ఏం చెబుతున్నది ..,? బంగారు వెండి బల్లుల యొక్క విశిష్టత ఏంటో తెలుసుకుందాం... బంగారు వెండి బల్లికి సంబంధించిన పురాణగాధ ప్రకారం గౌతమ మహర్షి వద్ద ఇద్దరు శిష్యులు వుండేవారు. నదీ తీరానికి వెళ్లి నీటిని తీసుకువచ్చే సమయంలో కుండలో బల్లి పడిన విషయాన్ని గుర్తించలేదు. అనంతరం దీన్ని చూసిన గౌతమమహర్షి వారిని బల్లులుగా మారిపొమ్మని శపించాడు. శాపవిముక్తి కోసం వారు ప్రార్థించగా కాంచీపురంలోని వరదరాజపెరుమాళ్ ఆలయంలో లభిస్తుందని ఉపశమనం చెప్పాడు. దీంతో వారు పెరుమాళ్ ఆలయంలోనే బల్లులు రూపంలో వుండి స్వామివారిని ప్రార్థించారు. కొన్నాళ్లకు వారికి విముక్తి కలిగి మోక్షం లభించింది. ఈ సమయంలో సూర్య,చంద్రులు సాక్ష్యంగా వుండటంతో బంగారు, వెండి రూపంలో శిష్యుల శరీరాలు బొమ్మలుగా వుండి భక్తులకు దోషనివారణ చేయమని ఆదేశిస్తాడు. బంగారు అంటే సూర్యుడు, వెండి అంటే చంద్రుడు అని కూడా అర్థం. సరస్వతీ దేవీ నుంచి శాపవిముక్తి పొందిన ఇంద్రుడు పెరుమాళ్ ఆలయంలో దీనికి గుర్తుగా ఈ బల్లి బొమ్మలను ప్రతిష్టించినట్టు మరో కథనం కూడా ఉంది.బల్లి ఇంట తిరగాడుతున్నప్పటికీ ...అది మీదపడితే దోషమనే విశ్వాసం ఎప్పటి నుండో మన ఆచారంలో ఉంది. అలా బల్లి పడినప్పుడు భయపడ కుండా....కంచి కామాక్షి ఆలయంలోని బల్లిని తలచుకుని స్నానం చేసి, ఇష్టదేవతారాధన చేయడం వల్ల ఆ దోషం పోతుందని చెప్పబడుతోంది. పౌరాణిక,చారిత్రక నేపథ్యాలను కలిగిన 'లక్ష్మీ వెంకటేశ్వరస్వామి' క్షేత్రం ఇక్కడ దర్శమిస్తుంటుంది. ఇక్కడి అమ్మవారి మందిరంపైకప్పుకి రెండు బల్లులు చెక్కబడి కనిపిస్తూ ఉంటాయి. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు..ఈ బల్లులను తాకుతుంటారు. అప్పటి వరకూ బల్లుల మీద పడటం వల్ల దోషాలు ఏమైనా ఉంటే అవి తప్పకుండా నివారించబడుతాయని స్థల పురాణం చెబుతోంది.బంగారు బల్లిని తాకటంతో అప్పటివరకూ చేసిన పాపాలు పోతాయన్న నమ్మకం చాలామందిలో ఉంటుంది. అలాంటిది అసలు సిసలు బంగారు బల్లే కనిపిస్తే..? నమ్మటానికి కాస్త కొత్తగా ఉన్నా ఇది నిజం. తాజాగా బంగారు బల్లి కనిపించి అందరిని విస్మయానికి గురి చేసింది.చాలా అరుదుగా ఉండే బంగారు బల్లులు ఇంకా ఉన్నాయని.. అవికూడా ఎక్కడో కాదు.. మన శేషాచల అడవుల్లో అన్న విషయం తాజాగా బయటపడింది. అంతరించే జాతుల్లో ఒకటిగా చెప్పే బంగారు బల్లులు ఈ మధ్యకాలంలో కనిపించటం లేదు. అలాంటిది శివరాత్రి పర్వదినానికి ఒకరోజు ముందు శేషాచలం ఏడుకొండల్లో కనిపించింది. రాతి గుహలే ఆవాసం.బంగారు బల్లి శాస్త్రీయ నామం కాలొడాక్టిలోడ్స్ అరీస్. ఇది రాత్రుల్లో సంచరించే నిశాచర జీవి. బంగారు వర్ణం పోలిన ముదురు పసుపు, లేత పసుపు రంగులో మెరిసినట్టు ఉంటుంది. ఇవి 150 నుంచి 180 మిల్లీ మీటర్ల వరకు పొడవు పెరుగుతాయి. రాతి గుహలు వాటి నివాసానికి అనుకూలం. సూర్యరశ్మి పడని, వేడి తగలని ప్రదేశాల్లో కనిపిస్తాయి. సాధారణంగా చీకటి పడ్డాక గుహల సందుల నుంచి వెలికి వస్తాయి.

# పదోన్నతిపై బదిలి అవుతున్న ఓసీ1 అధికారులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం

నా జీవితకాలం మర్చిపోలేని గని -ఉదయ్ హరిజన్

క్రమశిక్షణ గల గని నుండి ఎంతో నేర్చుకున్నాను -పేరాల శ్రీనివాసరావు

నాకు కూడా సహకరించండి -మేనేజర్ దురిశెట్టి రమేష్

ఎస్ఓపిలకు అనుగుణంగా పనిచేయండి -పిఓ రాజశేఖర్



(నేటి శుభోదయ) పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి :రామగిరి: ఆర్జీ3 ఓసి1 గనిలో పనిచేస్తు పదోన్నతిపై బదిలీ అవుతున్న అధికారులను ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికిన గని ఉద్యోగులు. ఓసీ1 సైట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సింగరేణి సంస్థ ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారంగా ఆర్జి2 ఓసిపి3 ప్రాజెక్ట్ అధికారిగా ఓసీ1 మేనేజర్ ఉదయ్ హరిజన్ మరియు ఎల్లందు ఏరియా కోయగూడెం ఓసి2 మేనేజరుగా గని రక్షణాధికారి పేరాల శ్రీనివాసరావు పదోన్నతిపై బదిలీ అవుతున్న సందర్భంగా గని ఉద్యోగులు ఆత్మీయ సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు.అలాగే గని మేనేజరుగా ఆర్జీ1 జీడీకే1 ఇంక్లైన్ బావి నుండి బదిలీపై వచ్చిన దురిశెట్టి రమేష్ ని పూల బొకేతో స్వాగతిస్తూ ముగ్గురు అధికారులను ఒకే వేదికలో శాలువాలు, కండువాలు, టవల్లతో పలు సెక్షణుల ఉద్యోగులతోపాటు, అధికారుల సంఘం, ప్రాతినిధ్య, గుర్తింపు యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించి మాట్లాడారు.ప్రాజెక్టు అధికారిగా వెళుతున్న ఉదయ్ హరిజన్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం ఏడు సంవత్సరాలు మేనేజరుగా పని చేసే అవకాశం ఇచ్చిన గని ఉద్యోగులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం వార్షిక లక్ష్యం చేధించి, ఆన్యూవల్ సేఫ్టీ కాంపిటీషన్లో ఉత్తమ గనిగా ఎంపిక అయ్యేటట్లు, కేంద్ర ప్రభుత్వంచే ఫైవ్ స్టార్ రేటింగ్ గనిగా ఎంపిక అవ్వడానికి పనిచేసి పేరు తెచ్చి నా జీవిత కాలం మర్చిపోలేని తృప్తినిచ్చిన ఉద్యోగులందరికీ రుణపడి ఉంటానని, ఓసీ1 గనిఉద్యోగులతో నాకు సొంత ఇంటిఫీలింగ్ ఉందని సంతోషకరమైన మాటలను వ్యక్తం చేశారు. రక్షణ అధికారిగా పనిచేసిన పేరాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏడు మాసాల పాటు పనిచేసి ఓసి1 గని నుండి ఎంతో నేర్చుకోవడం జరిగిందని సింగరేణిలో ఓసి1 క్రమశిక్షణ గని అన్నారు. నూతన మేనేజరుగా బాధ్యతలు చేపట్టిన దురిశెట్టి రమేష్ మాట్లాడుతూ గత అధికారులకు సహకరించి పేరు తెచ్చి వార్షిక లక్ష్యాన్ని రక్షణతో సాధించుటకు అందరూ సహకరించాలని కోరారు. గని ప్రాజెక్ట్ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ రక్షతో పనిచేస్తూ ఎస్ఓపిల ప్రకారంగా నడుచుకుంటూ ఎప్పటిలాగానే నూతన మేనేజర్ సహకరించి ఉత్పత్తికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అధికారుల సంఘం ప్రతినిధి ఎల్ వినాయక్, ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, గని ఐఎన్టియుసి పిట్ కార్యదర్శి వెంకట్ స్వామి గౌడ్, ఏఐటియూసి పిట్ కార్యదర్శి దుగ్యాల తిరుపతిరావు, సంక్షేమ అధికారి సాయికృష్ణ గని ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేదల కలలను సహకారం చేస్తున్న దశరథ్ నాయక్

## లిపేదింటి కలను సహకారం చేసిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ను అభినందించిన మాజీ మంత్రి హరీష్ రావు

రాధాకృష్ణ ట్రస్టు ద్వారా నిర్మించిన ఇంటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన హరీష్ రావు

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు నిప్పులు చెరిగారు



కడ్తాల్(నేటి శుభోదయ):పేదింటి కలను సహకారం చేసిన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలను మాజీమంత్రి, సిద్దిపేట్ శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తోటు మాజీ మంత్రి,మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిలు అభినందించారు.కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో గత ఏడాది రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఇంటిని గురువారం హరీష్ రావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్టు చైర్మన్,మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పేద ప్రజలకు తన ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలను కొనియాడారు.ముున్ముందు తన ట్రస్ట్ పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని సూచించారు. అనంతరం సిరికొండ గ్రామ పంచాయతీ పరిధిలో బోయిన్ గుట్ట తండాలో సేవాలాల్ మహారాజ్,బిఆర్ అంబేద్కర్,మహాత్మా గాంధీ విగ్రహాలను ఆవిష్కరించారు.అనంతరం సభలో పాల్గొన్న హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు జరిగారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నంతకాలం అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే హరిగోసలు పడుతున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో అరహామీ కూడా నెరవేర్చలేదని



పండిపడ్డారు.తెలంగాణ ప్రజలను అనేక హరిగోసలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేస్తే ఇన్ని సమస్యలు ఎందుకు ఉంటాయని పైరయ్యారు.ప్రజా పాలనను గాలికి వదిలి తన కుటుంబ ఆదాయాన్ని పెంచుకుంటున్నాడని సూచించారు.దమ్ముంటే రేవంత్ రెడ్డి బందోబస్తు లేకుండా బోయిన గుట్ట తాండకు రావాలని సవాల్ విసిరారు.రేవంత్ రెడ్డి సర్కార్ ది మాయ మాటలు తప్ప చేతలు ఒక్కటి లేదని అన్నారు.ప్రజలను మోసం చేసింది కాకుండా చివరికి దేవుళ్ళను కూడా ఒట్టేసి మోసం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంపాల్ నాయక్,జడ్పిటిసిలు ఉప్పల వెంకటేష్,అనురాధపత్యా నాయక్,విజితా రెడ్డి, మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటిసిలు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం.....

## అదనపు కలెక్టర్ డి.వేణు



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ -03: నేటిశుభోదయ దినపత్రిక : దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 98వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి రక్తపు చుక్క అని,నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, సంఘ అధ్యక్షులు మల్లేశం, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసులకు శక్తి యాప్ గురించి వివరిస్తున్న ప్రకాశం ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్





నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలకు వేసవి దాహార్తిని తీర్చేందుకు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో స్థానిక పోలీసులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సచివాలయ మహిళా పోలీసులకు శక్తి యాప్ గురించి ఆయన అవగాహన కల్పించారు. శక్తి యాపట్ల మహిళలకు విస్తృతంగా ప్రచారం చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు

# ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



వెల్దండ(నేటి శుభోదయ):ప్రజాపాలనలో ముందస్తు అరెస్టులు దేనికి సంకేతమని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ కల్వకుర్తి నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ హెచ్.సి.యు భూములను కాపాడేందుకు పోరాడుతున్న విద్యార్థులను వెల్దండ పోలీస్ లు ముందస్తుగా అరెస్టు చేయడం దేనికి సంకేతమని వారు మండిపడ్డారు.ఇది విద్యార్థి హక్కులపై దాడికి అధికార దుర్వినియోగం అన్నారు. క్యాంపస్‌లో 400 ఎకరాల భూమిని ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతీ పౌరుడికి ఉంది.అధికారబలంతో,అక్రమ అరెస్టులతో, ప్రకృతిని నాశనం చేయాలని చూస్తే ఊరుకునే పరిస్థితిలేదన్నారు.

విద్యార్థులపై దమనకాండ ఆపాలి

హెచ్.సి.యు భూములను కాపాడాలి

విద్యార్థుల గొంతును నొక్కాలని చూస్తే,తెలంగాణలో ఆత్మగౌరవ ఉద్యమం మరింత మిన్నంటుతుందని వారు అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువత ఏకమై ప్రభుత్వంపై ప్రతిఘటన తప్పదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఏబీవీపీ నాయకుల అరెస్టు అనంతరం వెల్దండ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగిందన్నారు.

# పేదోడి కంచంలో సన్న బియ్యం బువ్వ

## సురంగల్ లో సన్న బియ్యం పంపిణి
## చేవేళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవేళ్ల నియోజకవర్గం మొయినాబాద్ ఏప్రిల్ 03 నేటి శుభోదయ ప్రతి నిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కీలకమైన పథకాల అమలును కొనసాగిస్తోంది. గురు వారం నాడు మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సురంగల్ గ్రామంలో సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రాభించారు ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపెట్టిన చౌక ధరల రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రజల్లో విశేషంగా ఆదరణ పొందుతోంది. ఈ పథకాన్ని చేవెళ్ల నియోజకవర్గంలో మరింత విజయవంతంగా అమలు చేయడం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపడం కోసం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టిందని అన్నారు. నిరుపేదల కోసం మా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ చేయడం ప్రారంభించింది. పేదల కడుపు నిండేలా, వారికి పోషకాహారం అందేలా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోంది. ఈ కార్యక్రమం వల్ల లక్షలాది మంది పేదలు లబ్ధి పొందనున్నారు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలాగంటి మధుసూదన్ రెడ్డి, టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్, మైనబా పిఎసిఎస్ చైర్మన్ మందాడి చంద్రారెడ్డి, ముడిమల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, షాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల కావలి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రేషన్ డిపో వద్ద ఏర్పాటుచేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమకు లభిస్తున్న రేషన్ బియ్యం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

## ఎస్పీ ఏ ఆర్ దామోదర్ కు 3లక్షల చెక్కు

# అందజేసిన విద్యా సంస్థల ప్రతినిధులు




నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ సర్కిల్ కార్యాలయం ,పోలీస్ స్టేషన్ ను సందర్శించడానికి పామూరు విచ్చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి మూడు లక్షల రూపాయల చెక్కు అందజేసిన పామూరు పట్టణ విద్యాసంస్థల ప్రతినిధులు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ పామూరు సిఐ ఎం బీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు ల సూచనలతో పామూరు పట్టణంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు మూడు లక్షల రూపాయల చెక్ ను ఎస్పి కి అందజేయడం జరిగిందని వారు అన్నారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల ప్రతినిధులను ఎస్ పి ఏ ఆర్ దామోదర్, పామూరు సిఐ ఎం బీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో అక్షర విద్యాసంస్థల అధినేత కదిరి బాబు రంగారావు, ఆల్ఫా యాజమాన్యం, మదర్ కేర్ యాజమాన్యం, ఆదిత్య కాలేజ్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు

# ఫార్మా భూముల సర్వే అడ్డుకున్న రైతులు..



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 3 ( నేటి శుభోదయ): యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త గ్రామంలో గత ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం అసైన్డ్, పట్టా భూములను సేకరించి పరిహారం సైతం అందజేసింది. ఆ భూములలో సర్వే నిర్వహించి హద్దు రాళ్లను ఏర్పాటు చేయడానికి ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి, యాచారం తహసీల్దార్ అయ్యప్ప, రెవెన్యూ సిబ్బందితో అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఏసీపీ కేవీపీ రాజు, సీఐల ఆధ్వర్యంలో 200 మంది పోలీసు బలగాలతో గట్టి బందోబస్తు నడుమ గ్రామంలోకి చేరుకున్నారు. దీంతో గ్రామంలోని రైతులు తమ పట్టా భూముల్లోకి అధికారులు ఎలా వస్తారని నిలదీశారు. అధికారులను ప్రశ్నిస్తుండగా పోలీసులు రైతులను అరెస్టు చేయడంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పట్టా భూముల పై కోర్టులో స్టే ఉందని వాటి వద్దకు వస్తే ఊరుకునేది లేదని రైతులు స్పష్టం చేశారు. పరిహారం చెల్లించిన భూములలో హద్దురాళ్లను ఏర్పాటు చేసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. .

## కీర్తి శేషులు శ్రీ సోమ జగన్నాధం గుప్తా పేరునా

# పారిశుధ్య కార్మికులకు బట్టల పంపిణి



రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏప్రిల్3(నేటి శుభోదయ)బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ సీనియర్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్త తండ్రి కీర్తి శేషులు సోమ జగన్నాధం గుప్తా పేరునా బాబుల్ రెడ్డి నగర్ కాలనీ లో వారి స్వగృహంలో ( జిహెచ్ఎంసి ) పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మాజీ కౌన్సిలర్ మైలార్ దేవ్ పల్లి బిఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎస్,వెంకటేష్ కురుమ చేతులమీదుగా నూతన వస్త్రాల పంపిణి జరిగింది. ఈ కార్యక్రమంలో సోమ అశోక్, సోమ సందీప్, గట్టు ఆంజనేయులు, వనపర్తి ఆంజనేయులు, పి,జగన్ ఎస్,హనుమంత్ సాగర్, కిషోర్. రమేష్, పూజారి రవి, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి



పులిచెర్ల,ఏప్రిల్ 03 ,(నేటి శుభోదయ)- చిన్నగొట్టిగల్లు లో గురువారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పశువులు నీళ్లు తాగడానికి సుమారు 83 నీటి తొట్లు మండలానికి మంజూరు కావడంతో దానిలో భాగంగా రంగన్నగారిగడ్డ గ్రామంలో నీటి నిర్మాణానికి భూమిపూజ చేసారు. ముందుగా రంగన్నగారిగడ్డ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం నీటి తొట్టి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని అన్నారు. మండలంలో మరిన్ని నీటి తొట్టెలు కావాలని ప్రజలు కోరడంతో సానుకూలంగా స్పందించి, కొత్త వాటికి కూడా ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## రాజేంద్ర నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్

# ప్రధాన కార్యదర్శి గా జీ. బందయ్య ఎన్నిక



రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏప్రిల్3(నేటి శుభోదయ)రాజేంద్రనగర్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా జీ. బందయ్య ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, శ్రేయోభిలాషులు షాలువ పూల మాలలతో ఘనంగా సన్మానించారు. తనపై నమ్మకం తో ఓట్లేసి గెలిపించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. నేడు తేదీ 4 ఏప్రిల్ మధ్యాహ్నం కొత్త గా ఎనికైనా బార్ అసోసియేషన్ కు పూర్తి బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని అయన తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం లో న్యాయవాదులు డి. భూపాల్, కోరని రవీందర్, గణేష్ క్రాంతికుమార్ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# గుర్తుకొస్తున్నాయ్..!

- ఆకట్టుకుంటోన్న అడవి బిడ్డల ఆచారాలు.
- అపురూపం జీవన విధానం.
- సజీవ సంస్కృతి, ట్రైబల్ మ్యూజియం.
- భావితరాలకు విలువైన సమాచార వేదిక
- ఐటీడీఏ పీవో రాహుల్ దూరదృష్టి.
- అన్నీ హంగులతో ట్రైబల్ మ్యూజియం.
- త్వరలో ప్రారంభానికి సిద్ధం.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 03,(నేటి శుభోదయ), భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఐఏఎస్ ఆలోచన ప్రతి విషయంలో డిఫరెంట్ గా ఉంటుంది. ప్రతి పనిలో నూతన తరహా కోరుకుంటారు. ఏదైనా చక్కని ఆలోచన వచ్చిందంటే దాన్ని అమలు చేసే వరకు నిద్రపోరు. ఐటీడీఏ పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లో



ఇప్పటికే నూతన సంస్కరణలు తీసుకొచ్చి సఫలీకృతులైన ఐఏఎస్ రాహుల్ మరో నూతన వరవడికి శ్రీకారం చుట్టారు. అదే భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం. గతంలో కొన్ని కొన్ని సౌకర్యాలతో పరిమితమైన ఈ మ్యూజియం ప్రస్తుతం అన్ని హంగులతో సిద్ధమైంది. చూపర్లను ఆకట్టుకునే విధంగా మారింది. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచారాలు, జీవన విధానం కళ్ళకు కట్టినట్లు ఉట్టిపడేలా ఈ ట్రైబల్ మ్యూజియం కేరాఫ్ గా మారింది



### సజీవ సంస్కృతి కేరాఫ్ ట్రైబల్ మ్యూజియం :

భద్రాచలం ఐటిడిఏ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియం సజీవ సంస్కృతికి నిలయంగా మారింది. గిరిజనుల ఆనాటి ఆచార సాంప్రదాయాలు, జీవన విధానం, పండుగలు, ఉపయోగించిన పనిముట్లు అన్ని సేకరించి ట్రైబల్ మ్యూజియంలో భద్రపరిచారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లు ఈ మ్యూజియంలో ఉన్న వస్తువులు చూపిస్తున్నాయి. ఇవి చూపర్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. గిరిజనుల ఇల్లు, వాకిళ్లు, ఎడ్లబండ్లు, వేటకు ఉపయోగించిన వస్తువులు... ఇలా రకరకాలు ఆనాడు గిరిజనులు ఉపయోగించిన వస్తుశాలను ప్రదర్శనగా ఉంచటంతో ఇవి వీక్షకులను ఆలోచింప చేస్తున్నవి. గిరిజనుల వేషధారణ, అలవాట్లు, కట్టుబాట్లు తరతరాల చిత్రకళ కూడా శోభయామానంగా ఉన్నాయి. ఈ ట్రైబల్ మ్యూజియమును ఐటిడిఏ పిఓ రాహుల్ ఆధునికరించి ప్రస్తుతం అన్ని హంగులతో తీర్చిదిద్దారు. లైఫ్ స్టైల్ రూమ్, ఆర్నమెంట్ రూమ్, ఫెస్టివల్ రూమ్, హంటింగ్ రూమ్, ఇలా ప్రత్యేక రూముల్లో గిరిజనులు వాడిన పరికరాలను ఏర్పాటు చేశారు. ట్రైబల్ మ్యూజియం కు వచ్చే యాత్రికుల కోసం మరిన్ని అద్భుతమైన ఏర్పాట్లు చేశారు. గిరిజనులు ఉపయోగిస్తున్నటువంటి మట్టి ఇల్లు, ట్రెడిషనల్ హౌస్ లు ఏర్పాటు చేసి వాటిని అందంగా తీర్చిదిద్దారు. చిన్నపిల్లల కోసం ప్రత్యేకమైన బోటింగు ఏర్పాటు చేశారు. బీచ్ వాలీబాల్, బాక్స్ క్రికెట్, బ్యాడ్మింటన్, ఆచరి ఇలా రకరకాల ఆటలు ఆడుకునేందుకు మైదానాన్ని ఏర్పాటు చేశారు. గిరిజనుల రుచికరమైన, బలవర్ధకమైన ఆహారాన్ని ఈ ట్రైబల్ మ్యూజియంలో సిద్ధంగా యాత్రికుల కోసం ఉంచుతున్నారు. ఈ తరహా ఫాస్ట్ ఫుడ్ యాత్రకులకు ఎంతగానో సౌకర్యంగా ఉండనుంది. ప్రత్యేక విదలంకరణతో, అడుగడుగు ఆచార వ్యవహారాలు ఉట్టిపడేలా గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తూ ఆధునిక హంగులతో ట్రైబల్ మ్యూజియాన్ని సిద్ధపరిచారు. భద్రాచలం ప్రాంతానికి వచ్చే యాత్రికులతో పాటు, భక్తులు కూడా ఈ ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించేలా ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి రోజున ఈ ట్రైబల్ మ్యూజియం ప్రారంభించనున్నారు.



# సన్నబియ్యంలో అధిక వాటా కేంద్రానిదే - ఎమ్మెల్యే ధన్ పాల్

నేటి శుభోదయ నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: కేంద్ర ప్రభుత్వం 'గరీబ్ అన్న కళ్యాణ్ యోజన' ద్వారా 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తోందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నాందేవాడ మున్సిపల్ జోనల్ కార్యాలయం పక్కన 21వ రేషన్ షాప్ లో గురువారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని, లబ్ధిదారులకు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణలో 96 లక్షల మంది లబ్ధిదారులకు 5 కేజీల బియ్యం పూర్తిగా కేంద్రమే అందిస్తోందని వివరించారు.రాష్ట్రానికి కేంద్రం 5,800 కోట్ల రూపాయలు కేటాయిస్తోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను రేషన్ షాపుల్లో పెట్టకపోవడం తగదని, ప్రతి రేషన్ కార్డుపై మోడీ ఫోటో ఉండాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు, కార్పొరేటర్లు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య ఆశ సాధన కోసం పని చేయాలి

**మొయినాబాద్ మండల కురుమ సంఘం నాయకులు సంగరి మల్లేష్.**

**మొయినాబాద్ మండల మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు మోత్రా శ్రీనివాస్**

**మొయినాబాద్ మండలం లో ఘనంగా దొడ్డి కొమరయ్య 98 వ జయంతి**



చేవేళ్ల నియోజకవర్గం మొయినాబాద్ ఏప్రిల్ 03 నేటి శుభోదయ ప్రతి నిధి: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించాల్సిన మహానాయకుడు, భూమి కోసం, భుక్తి కోసం, జాతి విముక్తి కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన అమరజీవి దొడ్డి కొమరయ్య,అని గురువారం నాడు మొయినాబాద్ మున్సిపాలిటీ పట్టణంలో కురుమ సంఘము ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమరయ్య 98 వ జయంతి సభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మొయినాబాద్ మండల కురుమ సంఘం నాయకులు సంగరి మల్లేష్,మొయినాబాద్ మండల మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు మోత్రా శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, భూమికోసం రైతాంగ పోరాటంలో తన జీవితాన్ని అంకితం చేసిన తెలంగాణ ముద్దుబిడ్డ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య, జీవితాంతం సామాజిక సమానత్వం కోసం పోరాడారు. అన్యాయానికి ఎదురొడ్డి, శోషణను తుదముట్టించేందుకు ఆయన చూపిన ధైర్యసాహసాలు, ధర్మపోరాటం నేటికీ మనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఈ మహనీయుని జయంతి సందర్భంగా, ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, నిత్యం రైతు బాగోగులు, సామాజిక సమానత్వం కోసం పనిచేయాలని యువతకు పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో గణేష్ . శ్రీకాంత్ కృష్ణ. రాజ మల్లేష్. కురుమ సంఘము యూత్ మండల ప్రధాన కార్యదర్శి ఇంద్ర పార్టీ పాండు,మధు. ప్రవీణ్.మహేష్.వినయ్. కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు



# చిన్న తప్పు కుటుంబాలను చిత్రం చేస్తుంది

**భార్యాబిడ్డలను రోడ్డున పడేస్తుంది.. బాధ్యత గుర్తెరిగి మెలగండి**




ఒక చిన్న తప్పు మిమ్మల్ని కాకుండా మీకు ఎదురుగా వస్తున్న ఇతరుల కుటుంబాలను కూడా ఛిద్రం చేసి రోడ్డును పడేటట్లు చేస్తుందని ప్రకాశం ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. బుధవారం స్థానిక పామూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రకాశం ఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం, డ్రగ్స్ మత్తు పదార్థాలు వినియోగించడం, బాధ్యతలు మరిచి నడుచుకోవడం లాంటి చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తే కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. ఒక కుటుంబ పెద్దను కోల్పోతే ఆ కుటుంబ పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించగలరని అన్నారు. వాహనదారులు పోలీస్ నిబంధనలు పాటించి సత్ప్రవర్తనతో, బాధ్యతాయుతంగా నడుచుకొని సమాజంలో బాధ్యత కలిగిన పౌరులుగా మెలగాలని ఆయన సూచించారు. ముఖ్యంగా పామూరు పరిసర ప్రాంత ప్రజలు స్వతహాగా మంచి వ్యక్తులని పోలీస్ అధికారులు ఒక మంచి సందేశాన్ని తెలిపితే కచ్చితంగా పాటిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వరి యశ్వంత్, స్థానిక పోలీస్ సిబ్బంది, పలువురు పట్టణ ప్రముఖులు, ఆటో డ్రైవర్లు, వాహనదారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు




## ఎమ్మెల్సీ బిటి నాయుడుకు అభినందనలు,

# శుభాకాంక్షలు తెలిపిన చల్లా ప్రసాద్ వాల్మీకి



నేటి శుభోదయం (ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): రెండవసారి ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన బిటి నాయుడు ను అసెంబ్లీ ఆవరణలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఉదయగిరి నియోజకవర్గం టిడిపి అధికార ప్రతినిధి, వాల్మీకి సాధికారిక కన్వీనర్ చల్లాప్రసాద్ వాల్మీకి. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు టిడిపిలోనే పెద్దపీట వేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కోసం జై బాపు

# జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం



నేటి శుభోదయ నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గురువారం డోంకేశ్వర్ మండలం లోని తొండకూర్, దత్తాపూర్ గ్రామాల్లో కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగ పరిరక్షణ కోసం గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరచే ప్రయత్నాలు చేస్తోందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమమని అభివర్ణించారు. బీజేపీ నాయకులు సన్న బియ్యం కార్యక్రమాన్ని తమ ఘనతగా చెప్పుకోవడం మానుకోవాలని హితువు చేశారు. మోదీ పథకం ఉంటే దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో సన్న బియ్యం ఇవ్వాలని సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డొంకేశ్వర్ మండల పార్టీ ఇంచార్జి పంచరెడ్డి చరణ్, మండల అధ్యక్షుడు భూమేశ్ రెడ్డి,మాజీ సర్పంచ్,గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు దశ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వైఎస్ గంగాధర్,ఫరీద్,భరత్ రాజ్, దేగాం గంగారెడ్డి మండల పార్టీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా

# ఘన నివాళులు అర్పించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నేటి శుభోదయ నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా నాందేవ్ వాడ శివాజీ చౌక్లో ఆయన విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ భారతీయ సంస్కృతి, ధర్మ పరిరక్షణ కోసం పోరాడిన మహాయోధుడని పేర్కొన్నారు. మొఘలుల దురాగతాలను ఎదుర్కొని హిందూ స్వరాజ్య స్థాపన కోసం తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తుచేశారు. అలాగే, నేటి యువత శివాజీ మహారాజ్ జీవితం, ఆయన ధైర్యసాహసాలను నేర్చుకోవాలని, దేశ భవిష్యత్తు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద చెప్పినట్లు 'ఉక్కు నరాలు, ఇనుప ఖండరాలు, వజ్ర సంకల్పం' కలిగి ఉండాలి అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, శివాజీ మహారాజ్ అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నేటి శుభోదయ
తెలుగు దినపత్రిక



# ఘనంగా రవీందర్ జన్మదిన వేడుకలు.

### డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు.. అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్




మంథని, పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ -03 ( నేటి శుభోదయ దినపత్రిక ): మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు నేటి శుభోదయ మంథని ఆర్ సీ ఇంచార్జ్ చేరాలరవీందర్ జన్మదినం సందర్బంగా డివిజన్ క్లబ్



కార్యాలయం లో గురువారం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్,సహాయ కార్యదర్శి మాదారబోయిని కిషన్ యాదవ్,మహావాది సతీష్, రామడుగు శ్రీనివాస్, పీ ఎస్ అశోకన్, మేడగొని రాజమౌళి గౌడ్,మహేందర్, రవీందర్, శంకర్, శుభోద్దీన్, స్వామి, లక్ష్మాన్, శ్రవణ్, దాసరి రమేష్, నాంపల్లి శ్రీనివాస్, సంతోష్, పాత్రికేయ సభ్యులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కాగర్ వెంటనే నిలిపి వేయాలి




నేటి శుభోదయ నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: లిఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలని %జ్ఞా× మీ% న్యూడెమోక్రసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని %బీ÷% భవన్ లో పోస్టర్స్ ఆవిష్కరణ చేసిన అనంతరం జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ కి వ్యతిరేకంగా ఏప్రిల్ 8న హైదరాబాదు లో ఇందిరా పార్క్ వద్ద జరిగే ప్రజా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరారు. రాష్ట్రంలో అడివాసులపై జరుగుతున్న హింస, దౌర్జన్యాలు, ఎన్కౌంటర్ పేరుతో జరుగుతున్న హత్యలను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో సహజ సిద్ధంగా ఏర్పడ్డ ప్రకృతి సంపదను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా కట్టబెట్టేందుకే ఆదివాసులను అడవినుండి బలవంతంగా ఖాళీ చేయించి ఆ వనరులన్నీ బిజెపి అనుకూల కార్పొరేట్ శక్తులకు ఇవ్వడం కోసం కుట్రలు చేస్తుందని బిజెపి పాలనలో ఆత్మాకంఠ, క్రూరత్వానికి పరాకాష్ఠ గత మూడు సంవత్సరాల నుండి హిందుత్వ శక్తుల మందిర దూకుడుగా వ్యవహరిస్తూ పనిచేస్తున్నారని. ప్రశ్నించే శక్తులను వ్యక్తులను భయభ్రాంతులకు గురి చేస్తూ వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ వివిధ రకాల తప్పుడు కేసులు ఇరికించి జైల్లో పెడుతున్న పరిస్థితి నేడు ఉందన్నారు. మధ్య భారత దేశంలో ఆదివాసి ప్రాంతాలను సైనికీకరణ చేస్తూ పెద్ద ఎత్తున మిలిటరీ క్యాంపులు నిర్మిస్తూ హింసను సృష్టిస్తుందని ఏడుగురికి ఒక సైనికుడు చొప్పున ఈరోజు ఉన్నారు నాగాలాండ్, మణిపూర్, కాశ్మీర్ లాగా సైనిక నియంత్రణలోకి ఆ ప్రాంతాన్ని తీసుకుంటున్నారు భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చినటువంటి స్వేచ్ఛ స్వతంత్రాలను హరించే విధంగా ముఖ్యంగా ఆదివాసుల జీవించే హక్కును నిరాకరిస్తుంది భారత రాజ్యాంగం ద్వారా వారికి ఇచ్చినటువంటి హక్కులను అమలు చేయకుండా చట్టాలను తుంగలో తొక్కుతున్నారని తక్షణమే ఆపరేషన్ కగారిని నిలుపుదల చేయాలని అడివి ప్రాంతాల లో నెలకొల్పుతున్న సైనిక బేస్ క్యాంపులు ఎత్తివేయాలని ఆదివాసుల జీవించే హక్కుని కాపాడాలని ఆదివాసీల హత్యలను ఆపాలని ఎన్కౌంటర్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం దారుణ మారణ ఖండను మానుకోవాలని బూటకపు ఎన్కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని బహిరంగ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి నక్సలైట్లు, మావోయిస్టులను నిర్మూలిస్తామని రాజ్యాంగానికి చట్టానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు కోర్టులు కూడా సుమోటోగా కేసు తీసుకొని నమోదు చేయాలన్న అవసరం ఉంది కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పాసిస్టు విధానాలకు నిరసనగా ఏప్రిల్ 8న జరిగే ప్రజా ధర్న కార్యక్రమానికి మేధావులు రచయితలు కవులు కళాకారులు ప్రజాస్వామిక వాదులు తో పాటు అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమం హాజరై ఎన్డీఏ ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలనను ఎండగట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో %ూఖ్యమీ% జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య పార్టీ నాయకులు %బీ% సాయిబాబా, %×ఖీఖ% జిల్లా నాయకులు శివకుమార్, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ పి ఏ ఆర్ దామోదర్ ఐపిఎస్ ను సన్మానించిన మల్లెబోయిన బాల బ్రహ్మయ్య



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ల సందర్శనకు పామూరు విచ్చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ను శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించిన తిరగలదిన్నె టిడిపి సీనియర్ నాయకులు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య, మల్లెబోయిన గురుబ్రహ్మయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా విధులు నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, మద్యం, గంజాయి, మత్తు పదార్థాల వినియోగంపై వాహనదారులను ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ దామోదర్ ఐపీఎస్ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తమ అతి పెద్ద 'ద బ్రిలియెన్స్ డైమండ్ జ్యువెలరీ షో 'ను పంజాగుట్ట, హైదరాబాద్ కు తెచ్చిన జోయాలుక్కాస్



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి హైదరాబాద్: జోయాలుక్కాస్, ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, 3 నుండి 20 ఏప్రిల్ 2025 వరకు తమ పంజాగుట్ట షోరూంలో ప్రసిద్ధి చెందిన జోయాలుక్కాస్ బ్రిలియెన్స్ డైమండ్ జ్యువెలరీని ప్రతిబించడంతో హైదరాబాద్ ఎన్నడూ లేనంత ప్రకాశవంతంగా మెరవడానికి సిద్ధమైంది. ఈ గొప్ప ఎగ్జిబిషన్ ఈ సంవత్సరంలో అతి పెద్ద డైమండ్ జ్యువెలరీ హామీ ఇవ్వనుంది, డైమండ్స్, అన్ కట్ డైమండ్స్ మరియు ప్రెషస్ జ్యువెలరీ యొక్క ప్రత్యేకమైన కలెక్షన్ ను ప్రదర్శించనుంది. ఈ గొప్ప ఎగ్జిబిషన్ లో డైమండ్ జ్యువెలరీలో ఇంతకు ముందు చూడని స్టైల్ మరియు జోయాలుక్కాస్ వారి ఉత్తమమైన కళాపనితనానికి ఉదాహరణలు మరియు డిజైనర్ వివరాల ప్రదర్శించబడతాయి. ప్రతి గొప్ప ఆభరణం ఈ ఎగ్జిబిషన్ గురించి ప్రత్యేకంగా రూపొందించబడింది మరియు జోయాలుక్కాస్ బ్రిలియెన్స్ డైమండ్ జ్యువెలరీ షోలో కలెక్షన్ ప్రత్యేకంగా లభించేలా చేసింది. డైమండ్ ను, జ్యువెలరీని అభిమానించే వారి కోసం, బ్రిలియెన్స్ ను మొదటిగా వీక్షించి మరియు ఈ కళాఖండాలను సొంతం చేసుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశం. " డైమండ్స్ కోసం మరియు కళానిపుణతలో శ్రేష్టతకు మా నిబద్ధత కోసం ద జోయాలుక్కాస్ బ్రిలియెన్స్ డైమండ్ జ్యువెలరీ షో మా అభిరుచిని సంబరం చేస్తుంది," అని శ్రీ. జాయ్ అలూక్కాస్, ఛైర్మన్ %ఆ% జోయాలుక్కాస్ %బీణ% అన్నారు. " ఈ ప్రత్యేకమైన ప్రదర్శన మా కస్టమర్ల కోసం జీవితంలో ఒకసారి పొందే అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది, విలక్షణమైన మరియు పరిపూర్ణంగా తయారు చేయబడిన జ్యువెలరీని వారికి అందిస్తోంది ". ఉత్తమమైన జ్యువెలరీని గొప్పగా ప్రతిబించే ప్రదేశంగా నిలిచిన హైదరాబాద్ కు ఈ సాటిలేని కార్యక్రమాన్ని తీసుకురావడానికి మేము ఆనందిస్తున్నాము. " సాటిలేని డిజైన్లు మరియు ప్రపంచ స్థాయికి చెందిన కళాపనితనం చూపించడానికి అవకాశంగా, బ్రిలియెన్స్ డైమండ్ జ్యువెలరీ షో సాటిలేని ఆఫర్లు అందిస్తుంది. రూ. 1 లక్ష మరియు అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్ జ్యువెలరీని కొనుగోలు చేసిన కస్టమర్లు 1 గ్రా గోల్డ్ కాయిన్ ను ఉచితంగా పొందవచ్చు. మీరు ప్రత్యేకమైన సందర్భం కోసం స్టేట్మెంట్ ఆభరణాన్ని కోరుకుంటున్నా లేదా మీ కలెక్షన్ కు దీర్ఘకాలిక శాశ్వతమైన సంపదను చేర్చాలని భావిస్తున్నా, ఈ ఎగ్జిబిషన్ లో ప్రతి ఒక్కరి కోసం ఏదో ఒకటి ప్రత్యేకమైనది లభిస్తుంది. డైమండ్ మరియు ప్రెషస్ జ్యువెలరీలో ఉత్తమమైనది కనుగొనే ఈ సాటిలేని అవకాశాన్ని కోల్పోవద్దు.



## అంతర్జాతీయ మార్కెట్లో కోకో గింజల ధర కిలో రూ.770 పైమాటే

### వర్షాకాలం పంట పేరిట రూ.200-250కి మించి ధర ఇవ్వని వ్యాపారులు

### కొత్త పంటకు సైతం కిలోకు రూ.400-450 మాత్రమే చెల్లింపు

### గతేడాది ఇదే సమయంలో కిలో రూ.1,050 పలికిన ధర

### సిండికేట్గా ఏర్పడి రైతుల శ్రమను దోచేస్తున్న కంపెనీలు

### పట్టనట్టు వ్యవహరిస్తున్న కూటమి సర్కారు

# చాక్లెట్ పంట.. ధరలేక తంటా



అమరావతి: చాక్లెట్ పంట అన్నదాతకు చేదును పంచుతోంది. కంపెనీలు సిండికేట్గా మారి కోకో గింజల ధరల్ని అమాతం తగ్గించేయడంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. కష్టకాలంలో ఆదుకోవాల్సిన ప్రభుత్వం కంపెనీలకు కొమ్ముకాస్తూ తమని పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. రాష్ట్రంలో 1.12 లక్షల ఎకరాల్లో కోకో తోటలు ఉండగా.. ఎకరాకు 3-4 క్వింటాళ్ల చొప్పున ఏటా 12 వేల టన్నుల గింజల దిగుబడి వస్తోంది. ఇందులో 80 శాతం గింజల్ని క్యాడ్బరీ, మిగిలింది నెస్లే, క్యాంప్కో, లోటస్ తదితర కంపెనీలు సేకరిస్తున్నాయి. కోకో పంటకు నవంబర్ నుంచి జూన్ వరకు సీజన్. జూలై నుంచి అక్టోబర్ వరకు అన్ సీజన్. దిగుబడిలో రెండొంతులు సీజన్లోనూ, ఒక వంతు అన్ సీజన్లోనూ చేతికొస్తుంది. గతంలో సీజన్, అన్ సీజన్ అనే తేడా లేకుండా గింజలన్నింటినీ ఒకే రీతిలో అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా కంపెనీలు కొనుగోలు చేసేవి. ఇప్పుడా పరిస్థితి లేకపోవడంతో రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు.

### గతేడాది కిలో గింజల ధర రూ.1,050

గతేడాది ఇదే సమయంలో కిలో కోకో గింజలకు రూ.1,050 ధర లభించింది. ఈ ఏడాది కంపెనీలు సిండికేట్గా మారి అనూహ్యంగా ధరలు తగ్గించేయడంతో రైతులకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో కిలో గింజల ధర రూ.770కి పైగా పలుకుతుండగా, కంపెనీలు మాత్రం నాణ్యమైన (ప్రీమియం) గింజలకు సైతం రూ.400-450 మధ్య చెల్లిస్తున్నాయి. అన్సీజన్ గింజల్ని కొనేందుకు కంపెనీలు ఆసక్తి చూపడం లేదు. ఇదే అదునుగా ప్రైవేటు వ్యాపారులు కిలో రూ.200-250 మధ్య కొనుగోలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు. ప్రస్తుతం కోతకు వచ్చిన సీజన్ పంటకు సైతం కంపెనీలు గిట్టుబాటు ధర చెల్లించేందుకు ముందుకు రావడం లేదు. కోతకు సిద్ధంగా ఉన్న పంట కాకుండా రైతుల వద్ద దాదాపు 1,500 టన్నులకు పైగా కోకో గింజల నిల్వలున్నాయి.

### దిగుమతుల వల్లే..

ఈ ఏడాది చాక్లెట్ కంపెనీలు విదేశాల నుంచి కోకో గింజలు, పొడి, బటర్ దిగుమతి చేసుకోవడంతో ఇక్కడి రైతులు పండించిన పంటకు డిమాండ్ లేకుండాపోయింది. కోకో రైతుల్లో అత్యధికులు కౌలుదారులే. ఎకరాకు రూ.1.10 లక్షల నుంచి రూ.1.50 లక్షల వరకు కౌలు చెల్లిస్తుంటారు. తెగుళ్లు, చీడపీడలు, యాజమాన్య పనుల కోసం ఏటా రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు పెట్టుబడి పెడుతుంటారు. ఆశించిన స్థాయిలో దిగుబడులు రాక సతమతమవుతున్న రైతులు కంపెనీల మాయాజాలం వల్ల తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. సీజన్, అన్సీజన్తో సంబంధం లేకుండా అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా కోకో గింజల్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా.. ప్రభుత్వం జోక్యం చేసుకుని కంపెనీల మాయాజాలాన్ని అడ్డుకోవాలని ఏపీ కోకో రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ధరల స్థిరీకరణ నిధి పథకాన్ని కోకో రైతులకూ వర్తింప చేయాలని కోరారు. కోకో రైతులను ఆదుకోకపోతే ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

### ప్రభుత్వం స్పందించడం లేదు

ఎకరాకు రూ.1.40 లక్షల చొప్పున చెల్లించేలా 60 ఎకరాలను కౌలుకు తీసుకుని కోకో సాగు చేస్తున్నా. ఎకరాకు రూ.40 వేల వరకు పెట్టుబడులు అవుతున్నాయి. అన్సీజన్కు సంబంధించి 7 టన్నుల గింజలు ఉండగా.. కిలో రూ.330 చొప్పున 2.50 టన్నులు అమ్మాను. మిగిలిన 4.50 టన్నులు అమ్ముదామంటే కొనేవారు లేదు. సీజన్కు సంబంధించి 7 టన్నుల గింజల్ని కిలో రూ.550 చొప్పున కొన్నారు. ఇంకా 4 టన్నులు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పుడు కిలో రూ.450కు మించి కొనలేమని చెబుతున్నారు. మరో రెండు టన్నుల వరకు పంట రావాల్సి ఉంది. ఈ ఏడాది పెట్టుబడులు కూడా వచ్చేలా కనిపించడం లేదు. లీజుకు చెల్లించాల్సిన మొత్తం నష్టపోయినట్టే. పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. ఏమాత్రం స్పందించలేదు.

### రూ.45 లక్షలకు పైగా నష్టపోతున్నా

ఈ రైతు పేరు అవర్ని అనిల్కుమార్. ఏలూరు జిల్లా పెదవేగి మండలం రాయన్నపాలేనికి చెందిన ఈయన 150 ఎకరాలను కౌలుకు తీసుకుని.. ఎకరాకు రూ.1.40 లక్షల చొప్పున కౌలు చెల్లిస్తూ కోకో సాగు చేస్తున్నారు. ఎకరాకు రూ.40 వేల చొప్పున పెట్టుబడి అవుతోంది. ఎకరాకు 3.50 క్వింటాళ్ల చొప్పున కోకో గింజల దిగుబడి వచ్చింది. అన్ సీజన్(వర్షాకాలం)లో తీసిన పంటను కొనేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు. బతిమాలుకుంటే కిలోకు రూ.200-250 మించి ధర ఇచ్చేది లేదంటున్నారు. గతేడాది ఇదే సమయంలో సీజన్, అన్ సీజన్తో సంబంధం లేకుండా కిలో గింజలకు రూ.1,050 చొప్పున ధర దక్కింది. ఈ ఏడాది అమాంతం ధర తగ్గిపోవడంతో ఎకరాకు రూ.30 వేల చొప్పున మొత్తంగా తాను రూ.45 లక్షల మేర నష్టపోతున్నట్టు రైతు అనిల్కుమార్ ఘొల్లుమంటున్నారు. కోకో గింజల్ని కొనుగోలు చేసే కంపెనీలు సిండికేట్గా మారి ధరల్ని దారుణంగా తగ్గించేయడంతో కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన చెందుతున్నారు.

## వక్ఫ్ ఆస్తులు కాజేసే కుట్రే పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం

### విపక్షాలు, ముస్లిం సంఘాలు

### మెరుగైన నిర్వహణ కోసమే: కేంద్రం

# బిల్లుపై ఎవరి వాదనేమిటి?



వక్ఫ్.. కొద్ది రోజులుగా దేశమంతటా చర్చనీయాంశం మారిన అంశం. ఇస్లాం సంప్రదాయంలో ముస్లిం సమాజ ప్రయోజనం కోసం చేసే దానం లేదా విరాళాన్ని వక్ఫ్ అంటారు. వక్ఫ్ ఆస్తులన్నీ అల్లాకు చెందుతాయని భావిస్తారు. కనుక వాటి అమ్మకం, ఇతర ప్రయోజనాలకు వాడకం పూర్తిగా నిషిద్ధం. మసీదులు, మదర్సాలు, శ్మశానవాటికలు, అనాథాశ్రమాల నిర్మాణ నిర్వహణ తదితరాల నిమిత్తం ఉపయోగించాలి. భారత్లో వక్ఫ్ సంప్రదాయం 12వ శతాబ్దంలో ఢిల్లీ సుల్తానుల హయాంలో మొదలైంది. స్వాతంత్ర్యానంతరం 1954లో కేంద్ర వక్ఫ్ చట్టం వచ్చింది. దాని స్థానంలో 1995లో తెచ్చిన కొత్త చట్టం ద్వారా వక్ఫ్ బోర్డులకు




మరిన్ని అధికారాలు దఖలు పడ్డాయి. వాటిని అపరిమితంగా పెంచుతూ యూపీఏ ప్రభుత్వం 2013లో మరిన్ని సవరణలు చేసింది. దేశవ్యాప్తంగా 8.7 లక్షలకు పైగా వక్ఫ్ ఆస్తులున్నాయి! వీటన్నింటికీ కలిపి 9.4 లక్షల ఎకరాలున్నాయి! ఆ లెక్కన వక్ఫ్ బోర్డులు దేశంలో మూడో అతి పెద్ద భూ యజమానులుగా అవతరించాయి. వాటి భూముల మొత్తం విలువ కనీసం రూ.1.2 లక్షల కోట్ల పై చిలుకేనని అంచనా. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 30 వక్ఫ్ బోర్డులున్నాయి. వాటిలో అవినీతి తీవ్ర సమస్యేనని ముస్లిం సంఘాలు కూడా అంగీకరిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారమే దేశవ్యాప్తంగా 60 వేలకు పైగా వక్ఫ్ స్థలాలు అన్యాక్రాంతమయ్యాయి. 13 వేలకు పైగా ఆస్తులు కోర్టు వివాదాల్లో ఉన్నాయి. ఇక 4.35 లక్షల ఆస్తుల గురించి




సమాచారమే లేదు! వక్ఫ్ భూములను రక్షించాల్సిన ప్రభుత్వమే వాటిని అన్యాక్రాంతం చేస్తోందని సచార్ కమిటీ ఆక్షేపించింది కూడా. అయితే తీవ్ర వాద వివాదాల నడుమ వక్ఫ్ సవరణ బిల్లును లోక్సభ బుధవారం ఆమోదించింది. కేంద్ర వక్ఫ్ మండలి, రాష్ట్ర వక్ఫ్ బోర్డుల ఏర్పాటుకు ఈ బిల్లు వీలు కల్పిస్తోంది. ఈ బిల్లు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమన్నది విపక్షాల ఆరోపణ. దీన్ని వక్ఫ్ భూములను ముస్లింల నుంచి లాక్కునేందుకు మోదీ సర్కారు కుట్రగా ముస్లిం వంటి పార్టీలు అభివర్ణిస్తున్నాయి. ఇందులోని పలు ప్రతిపాదనలు 14, 26, 29 తదితర ఆర్టికల్స్కు పూర్తిగా విరుద్ధమని వాదిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ సర్కారు కుట్రగా మజ్లిస్ వంటి పార్టీలు ఇండియాటుడే న్యూస్ చానల్ కన్సల్టింగ్ ఎడిటర్ రాజ్దీప్ సర్దేశాయ్ బుధవారం చర్చా కార్యక్రమం నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా, వ్యతిరేకంగా పలు పార్టీల నేతలు తదితరులు, నిపుణులు వాదనలు విన్పించారు. వక్ఫ్ ఆస్తుల అంతిమంగా పేద ముస్లింల అభ్యున్నతికి దోహదపడాలన్నదే తాజా

# బేకరీలన్నీ మూసివేత

### అంతర్జాతీయ సాయానికి ఇజ్రాయెల్ మోకాలడ్డు

# గాజాలో ఆకలి కేకలు- పిండీ లేదు.. తిండీ లేదు



రంజాన్ పండుగతో పాటే ప్రపంచవ్యాప్తంగా ముస్లిం ఉపవాస దీక్షలు ముగిసినా గాజాలో మాత్రం పాలస్తీనియన్లకు నిత్య ఉపవాసాలే కొనసాగుతున్నాయి. తినడానికి ఏమీ లేక ఖాళీ జనం దొర్లలెందుతున్నారు. గాజాకు మానవతా సాయాన్ని, ఆహార సరఫరాను ఇజ్రాయెల్ పూర్తిగా అడ్డుకోవడంతో పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడింది. ఐరాసతో పాటు అంతర్జాతీయ సమాజం భారీ పరిమాణంలో పంపిన ఆహార నిల్వలన్నీ సరిహద్దుల వద్దే కుళ్లిపోతున్నాయి. గాజా ఏమా నిస్సహాయ స్థితిలో ఆకలితో యుద్ధం చేస్తోంది. రంజాన్ పండుగ సందర్భంగా కూడా కనీసం రొట్టెముక్కయినా దొరకని కుటుంబాలెన్నో..! ఇది చాలదన్నట్టు పిండి నిల్వలు కూడా పూర్తిగా నిండుకోవడంతో తాజాగా గాజాలో బేకరీలన్నీ మూతబడ్డాయి!! ఈద్, పవిత్ర రంజాన్ మాసానికి ముగింపు. సాధారణంగా అయితే గాజావాసులకు వేడుకే. కుటుంబాలన్నీ కలిసి ఆనందంగా పండుగ జరుపుకొంటాయి. కానీ గతేడాది మాదిరిగానే ఈసారి కూడా అక్కడ ఈద్ పాలస్తీనావాసుల ఆకలి కేకలు, ఇజ్రాయెల్ బాంబు దాడుల నడుమే ముగిసింది. యుద్ధం దెబ్బకు గాజా ఆహారోత్పత్తి సామర్థ్యం పూర్తిగా పడకేసింది. దాంతో తిండికి కూడా అంతర్జాతీయ సాయంపైనే ఆధారపడుతోంది. ఇజ్రాయెల్ మాత్రం తమ బందీల విడుదల కోసం హమాస్పై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాల్లో భాగంగా మార్చి నుంచే గాజాకు ఆహారం, మానవతా సాయం సరఫరాను పూర్తిగా నిలిపివేసింది. దాంతో సహాయక ట్రక్కులు గాజాలో అడుగు పెట్టి మూడు వారాలు దాటింది. 18 నెలల క్రితం యుద్ధం మొదలైనప్పటి నుంచీ గాజాకు ఇంతకాలం పాటు ఎలాంటి ఆహార సరఫరాలూ అందకపోవడం ఇదే తొలిసారి. దాంతో ఇంధనం తదితరాల కొరత తారస్థాయికి చేరింది. అంతేకాదు, కనీసం పిండి నిల్వలు కూడా లేని పరిస్థితి! దాంతో బుధవారం గాజాలోని బేకరీలన్నీ మూతబడ్డాయి. స్థానిక బేకరీ యజమానుల సంఘం ఛీఫ్ అబ్దెల్ నాసర్ అల్-అజ్రామి ఈ మేరకు ప్రకటించారు. "గిడ్డంగుల్లో పిండి పూర్తిగా అయిపోయినట్టు వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం (డబ్ల్యూఎఫ్పీ) మాకు తెలిపింది. ఇజ్రాయెల్ రఫా క్రాసింగ్ తదితరాలను తెరిచి సహాయక సామగ్రి, మానవతా సాయాలను తిరిగి గాజాలోకి అనుమతించేదాకా బేకరీలు పనిచేయబోవు"అని వెల్లడించారు.

### అబద్ధాలతో నిద్రపుచ్చుతూ...

పాలస్తీనియన్ల ఆకలిని తీరుస్తున్న ప్రధాన వనరు రొట్టె మాత్రమే. చికెన్, మాంసం, కూరగాయలు అందుబాటులో లేకపోవడమే ఇందుకు కారణం. అందుబాటులో ఉన్న ఇతర ఆహార పదార్థాలు రొట్టెను తింటూ రోజులు వెళ్లదీస్తున్నారు. "పరిస్థితి వివరించలేనంత దారుణంగా ఉంది. నా కుటుంబసభ్యులకు బ్రెడ్ కోసం ఉదయం 8 గంటల నుంచి వెతుకుతున్నాను. డెయిర్ అల్-బలాహ్లోని అన్ని బేకరీల చుట్టూ తిరిగా. ఒక్కటీ కూడా పనిచేయడం లేదు. పిండి లేదు. కట్టె లేదు. ఏమీ లేవు. కనీసం తాగేందుకు నీళ్లు కూడా లేవు. ఇంత దారుణం చూస్తామని ఎన్నడూ అనుకోలేదు"అని ఇబ్రహీం అల్ కుర్ద్ అనే స్థానికుడు వాపోయాడు. "పిల్లలు రాత్రి భోజనం చేయకుండానే పడుకుంటున్నారు. ఈ ఒక్క రాత్రికి ఓపిక పట్టండి, ఉదయాన్నే పిండి తెచ్చుకుందామని వారికి అబద్ధాలు చెబుతూ నిద్రపుచ్చుతున్నా"అంటూ కన్నీటిపర్యంతమయ్యాడు. రఫా తదితర క్రాసింగ్లను తిరిగి తెరిచేలా ఇజ్రాయెల్పై అంతర్జాతీయ సమాజం ఒత్తిడి తేవాలని ఆయన వేడుకుంటున్నాడు.

### చుక్కల్లో పిండి ధరలు...

రొట్టెతో పాటు గాజావాసులకు వంట కోసం గ్యాసు కూడా బేకరీలే అందించేవి. అవి మూతబడటంతో తిండి వండుకోవడానికి కలపనే ఆశ్రయిస్తున్నారు. కానీ దానికీ తీవ్ర కొరతే ఉంది. కలపను బ్లాక్ మార్కెట్లో అడ్డగోలు ధరలకు అమ్ముతున్నారు. దాంతో అదీ జనానికి అందుబాటులో లేకుండా పోయింది. నూనె, ఈస్ట్ వంటి బేకింగ్ పదార్థాలు కూడా కొనలేని పరిస్థితి! బేకరీలు మూతబడటంతో పిండి ధరలు అమాంతం రెక్కలొచ్చాయి. ఒక్క సంచీ ఏకంగా 400 షెకెల్స్ (115 డాలర్ల)కు అమ్ముతున్నారు. యుద్ధానికి ముందు 25 షెకెల్స్ ఉండేది. గత జనవరిలో స్వల్పకాలిక కాల్పుల విరమణ సందర్భంగా కూడా 35 షెకెల్స్కు దొరికేది. "ప్రజలు ఇప్పుడు యుద్ధ భయాన్ని, బాంబు దాడులను, వలస కష్టాలను, అన్నింటినీ మర్చిపోయారు. వారి ఆలోచనలన్నీ ఏ పూటకు ఆ పూట పిండి ఎలా దొరుకుతుందా అన్నదాని మీదే ఉన్నాయి"అని ఉత్తర గాజాకు చెందిన ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ అహ్మద్ డ్రిమ్లి ఆవేదన వెలిబుచ్చారు. "యుద్ధం మొదలైనప్పుడు ప్రజలు ఆరోగ్యంగా, దేన్నయినా తట్టుకునే సామర్థ్యంతో ఉన్నారు. ఇప్పుడంతా మారిపోయింది. రొట్టెకు కూడా దిక్కు లేదు! దాంతో జనం ఏది దొరికినా తిని కడుపు నింపుకుంటున్నారు. కానీ కొద్ది రోజులుగా చాలామందికి తినేందుకు ఏమీ దొరకడం లేదు. బియ్యం కొనడానికి అప్పు చేస్తున్నారు. ఇంట్లో ఉన్నవన్నీ అమ్ముకుంటున్నారు. చాలామంది పాలస్తీనియన్లు రద్దీగా ఉన్న గుడారాల్లో బతుకీడుస్తున్నారు. కొందరైతే వీధుల్లోనే నిద్రపోతున్నారు. తిండి వండుకునే పరిస్థితులు కూడా లేవు"అంటూ గాజాలోని దైన్యాన్ని ఆయన వివరించారు.

### దారుణ సంక్షోభం: ఐరాస

"కాల్పుల విరమణ సమయంలో గాజాలోకి రోజుకు 500 నుంచి 600 ట్రక్కుల్లో సహాయక సామగ్రి వచ్చేది. ఇప్పుడన్నీ ఆగిపోయాయి. కాల్పుల విరమణ ముగిసి యుద్ధం తిరిగి మొదలైనప్పటినుంచీ భౌగోళికంగా మానవతా సంక్షోభం నెలకొంది. మార్చి 2 నుంచి గాజాలోకి మానవతా సాయాన్ని ఇజ్రాయెల్ పూర్తిగా ఆపేసింది. ముఖ్యంగా బేకరీల మూతతో ఆహారం కోసం కేవలం వాటిపైనే ఆధారపడ్డ లక్షలాది మంది అల్లాడుతున్నారు. దిగ్బంధాన్ని తక్షణం ఎత్తేయకపోతే గాజాలో త్వరలోనే మరణమృదంగం తప్పదు"అని ఐక్యరాజ్యసమితి పాలస్తీనా శరణార్థుల ఏజెన్సీ (యూఎన్ఆర్డబ్ల్యూఏ) కమిషనర్ జనరల్ ఫిలిప్ లజారి హెచ్చరించారు.

# ఈ లక్షణాలు షుగర్?

## వ్యాధికి సంకేతాలు కావొచ్చు... జాగ్రత్త!

మారిన జీవన శైలితో చాలా మందిలో మధుమేహం సమస్య

మొదట్లో దీనిని గుర్తించలేక తీవ్ర అనారోగ్యాల బారినపడుతున్న ప్రజలు

కొన్ని లక్షణాలను గుర్తించి జాగ్రత్త పడాలని సూచిస్తున్న నిపుణులు

మారిన ఆహార అలవాట్లు, సరిగా నిద్ర లేకపోవడం, శరీరానికి వ్యాయామం లేకపోవడంతో చాలా మంది షుగర్ (మధుమేహం) బారిన పడుతున్నారు. ఇది సైలెంట్ కిల్లర్. పైకి కనబడకుండానే శరీరాన్ని గుల్ల చేసే మహమ్మారి. మధుమేహం ఉన్నవారికి తరచూ మూత్రం రావడం, ఎప్పుడూ దాహంగా అనిపిస్తుండటం వంటి కొన్ని లక్షణాలు ఉంటాయన్న విషయం చాలా మందికి తెలుసు. కానీ మధుమేహానికి మరికొన్ని లక్షణాలు కూడా ఉంటాయని... వాటిని గమనిస్తే, ముందే జాగ్రత్త పడవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.






### చర్మంలో మార్పులు

మధుమేహం బారినపడిన వారి చర్మంలో మార్పులు వస్తాయి. చర్మంపై నల్లటి ప్యాచ్ లు ఏర్పడతాయి. ముఖ్యంగా చర్మం ముడత పడే భాగాలైన మెడ వెనుక, బాహుమూలాలు, జననేంద్రియాల వంటి చోట చర్మం నల్లగా, మందంగా, గరుకుగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.

తరచూ ఇన్ఫెక్షన్లు సోకుతుండటం రక్తంలో అధికంగా చక్కెర స్థాయిలు ఉంటే... శరీరంలో రోగ నిరోధక వ్యవస్థ పనితీరు దెబ్బతింటుంతతదని నిపుణులు చెబుతున్నారు. దీనితో మధుమేహం బారినపడినవారు తరచూ ఇన్ఫెక్షన్లకు లోనవుతుంటారు. ముఖ్యంగా మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, స్కిన్ ఇన్ఫెక్షన్లు వంటివి తరచూ వస్తుంటాయి. జలుబు కూడా త్వరగా వస్తుందని వివరిస్తున్నారు. ఈ లక్షణాలు తరచూ కనిపిస్తుంటే... వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.

### చిగుళ్ల నుంచి రక్తం కారడం...

దంతాలు, చిగుళ్ల మధ్య సందు పెరగడం, చిగుళ్ల నుంచి తరచూ రక్తం కారడం, నోటి దుర్వాసన వంటివి 'పెరియోడాంటైటిస్' అనే వ్యాధి లక్షణాలు. మధుమేహం ఉన్నవారిలో ఈ సమస్య వచ్చే అవకాశం ఎక్కువని నిపుణులు చెబుతున్నారు. అలాంటి వారు వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

### కంటి చూపులో మార్పులు...

రక్తంలో షుగర్ స్థాయిలు తరచూ హెచ్చుతగ్గులకు గురవుతుండటం వల్ల కంటి చూపులో మార్పులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. దృశ్యం మసకగా కనిపించడం, సరిగా ఫోకస్ చేయలేకపోవడం వంటివి అకస్మాత్తుగా మొదలవుతాయని సూచిస్తున్నారు. ఇలాంటప్పుడు నిర్లక్ష్యంగా ఉంటే కంటి చూపు దెబ్బతినే ప్రమాదం ఉంటుందని... తగిన పరీక్షలు చేయించుకుని, మందులు వాడాలని స్పష్టం చేస్తున్నారు.

### వినికిడిలో మార్పులు...

మధుమేహం, అధిక రక్తపోటు కారణంగా చెవి అంతర్భాగంలోని సూక్ష్మ రక్తనాళాలు దెబ్బతింటాయని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఉన్నట్టుండి వినికిడికి సంబంధించిన మార్పులు తలెత్తుతాయని వివరిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని రకాల ధ్వనులు సరిగా వినపడవని చెబుతున్నారు. మధుమేహానికి సంబంధించిన ఇతర లక్షణాలు కూడా ఉంటే... ముందు జాగ్రత్తగా పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.

### మానసిక స్థితిలో మార్పులు...

మధుమేహం కేవలం శారీరకంగానే కాదు మానసికంగా కూడా సమస్యలను తెస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రక్తంలో షుగర్ స్థాయులు తరచూ మారిపోతుండటం వల్ల... ఉన్నట్టుండి మూడ్ మారిపోతుండటం (మూడ్ స్వింగ్), చిరాకు, కోపం, దేనిపైనా సరిగా దృష్టిపెట్టలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరిస్తున్నారు.

### తరచూ తిమ్మిర్లు రావడం...

చూడటానికి చిన్న సమస్యే అయినా తరచూ కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు రావడం, సూదులతో గుచ్చుతున్నట్టుగా ఇబ్బంది అనిపించడం కూడా మధుమేహం లక్షణాలేనని నిపుణులు చెబుతున్నారు.

### ఈ విషయం మాత్రం మరవొద్దు

పైన చెప్పినవన్నీ మధుమేహం లక్షణాలే అయినా... మరికొన్ని ఇతర ఆరోగ్య సమస్యలు, వ్యాధుల కారణంగా కూడా తలెత్తే అవకాశం ఉంటుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అందువల్ల ఈ లక్షణాలు కనిపించగానే మధుమేహం అని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచిస్తున్నారు. అలాగని ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని, వైద్య పరీక్షలు చేయించుకుని సమస్యను గుర్తించాలని, మందులు వాడాలని స్పష్టం చేస్తున్నారు.

---

# రోజుకు అరగంట వ్యాయామంతో జ్ఞాపకశక్తి మెరుగు:

తాజా అధ్యయనంలో వెల్లడి

లండన్ యూనివర్సిటీ కాలేజీ శాస్త్రవేత్తల తాజా అధ్యయనం

50 నుంచి 83 ఏళ్ల వయసున్న 76 మందిపై అధ్యయనం

రోజుకు అరగంట వ్యాయాయం, ఆరు గంటల నిద్ర తర్వాత జ్ఞాపకశక్తి మెరుగైనట్టు గుర్తింపు

ది ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ బిహేవియరల్ న్యూట్రిషన్ అండ్ ఫిజికల్ యాక్టివిటీ'లో అధ్యయన వివరాలు



క్రమం తప్పకుండా చేసే వ్యాయామంతో ఒనగూరే ప్రయోజనాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రతి రోజూ చేసే వ్యాయామం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతోపాటు టైప్2 డయాబెటిస్ వంటివాటిని దూరంగా ఉంచుతుంది. శరీర బరువును కూడా అదుపులో పెట్టుకోవచ్చు. అయితే, కేవలం అరగంటపాటు వ్యాయామం .. బ్రిస్క్ వాకింగ్, సైక్లింగ్, డ్యాన్సింగ్ వంటివి చేయడం ద్వారా మధ్యవయసు వారు తమ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. గంటల తరబడి వ్యాయామం తర్వాత వారి జ్ఞాపకశక్తి మెరుగవుతుందని గత అధ్యయనాలు చెప్పినప్పటికీ అది ఎంతకాలం అన్న విషయంలో స్పష్టత లేదు. తాజాగా 'ది ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ బిహేవియరల్ న్యూట్రిషన్ అండ్ ఫిజికల్ యాక్టివిటీ'లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. సగటున 50 నుంచి 83 ఏళ్ల మధ్య వయసున్న వారు మధ్యస్థం నుంచి కఠినమైన వ్యాయామం తర్వాత వారి మెదడు చురుకుదానాన్ని పొంది, జ్ఞాపకశక్తిలో గణనీయమైన మార్పును శాస్త్రవేత్తలు గుర్తించారు. తక్కువ సేపు కూర్చోవడం, ఆరుగంటలు, అంతకుమించి హాయిగా నిద్రపోవడం ద్వారా ఒక రోజల్లా వారిలో జ్ఞాపకశక్తి మెరుగైనట్టు లండన్ యూనివర్సిటీ కాలేజీ శాస్త్రవేత్తలు తెలిపారు. మొత్తం 76 మందిపై 8 రోజులపాటు నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయాన్ని వారు గుర్తించారు. రోజుకు అరగంటపాటు వ్యాయాయం, కంటి నిండా నిద్ర తర్వాత వారి జ్ఞాపకశక్తిని పరీక్షించేందుకు ఆన్‌లైన్ టెస్ట్ నిర్వహించగా మంచి స్కోరు సాధించినట్టు అధ్యయనకారులు తెలిపారు.

---




## సరైన పోషకాహారం లేక రక్తహీనతతో బాధపడుతున్నవారు ఎందరో...

## ముఖ్యంగా స్త్రీలలో రక్త హీనత సమస్య మరింత ఎక్కువ

## కొన్ని రకాల పళ్లను తరచూ తీసుకుంటే ప్రయోజనం ఉంటుందంటున్న నిపుణులు

మన ఆహార అలవాట్లలో చాలా మార్పులు వచ్చాయి. జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ తినడం ఎక్కువైంది. పైగా ఆల్కాహాల్ వంటి అలవాట్లతో మనం తినే ఆహారం నుంచి పోషకాలు శరీరానికి అందకుండా పోతున్నాయి. దానితో చాలా మందిలో ఐరన్ లోపం ఉంటోంది. ఇది రక్త హీనత సమస్యకు దారి తీస్తోంది. ముఖ్యంగా మహిళల్లో ఈ సమస్య అధికం. రక్త హీనత కారణంగా శరీరంలో నిస్సత్తువ ఆవహిస్తుంది. రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది. అందువల్ల మనం తీసుకునే ఆహారంలో భాగంగా కొన్ని రకాల పళ్లను చేర్చుకుంటే... ఐరన్ లోపం నుంచి బయటపడొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆ వివరాలివిగో...

మల్బరి పళ్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ముఖ్యంగా మాంసాహారం తీసుకోనివారికి ఇవి ఎక్కువ ప్రయోజనకరం. ప్రతి 100 గ్రాముల మల్బరి పళ్లలో 2.6 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. రైజిన్స్ (ఎండు ద్రాక్ష)లలో ప్రతి వంద గ్రాములకు 1.9 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలోనూ చక్కెరలు ఎక్కువ. అయితే వీటి విషయంలో మధుమేహం వంటివి ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. ప్రతి వంద గ్రాముల ఖర్జూరాలలో 0.9 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలో సహజ చక్కెరలు ఎక్కువ. ఉదయం పూట స్నాక్స్ గా తీసుకుంటే బాగుంటుందని నిపుణులు చెబుతున్నారు. యాపిల్స్ తోనూ ఐరన్ బాగానే అందుతుంది. ప్రతి వందగ్రాములకు 0.5 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. పుచ్చకాయ (వాటర్ మెలన్)లో ఐరన్ ఎక్కువే. ప్రతి 100 గ్రాముల వాటర్ మెలన్ లో 0.4 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. పైగా శరీరానికి అదనపు పోషకాలు కూడా అందుతాయి. ప్రతి వంద గ్రాముల దానిమ్మ గింజల్లో 0.3 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. అంతేకాదు విటమిన్ సీ, యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువ. ఇవి శరీరం ఐరన్ ను బాగా సంగ్రహించేందుకు తోడ్పడుతాయి. కివీ పళ్లలోనూ ప్రతి వంద గ్రాములకు 0.3 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలో విటమిన్ సీ చాలా ఎక్కువ. అంజీర్ (ఫిగ్స్)లో ప్రతి వంద గ్రాములకు 0.2 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలోని ఫైబర్, ఇతర పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. ఇదే ఎండబెట్టిన అంజీర్ లో ఐరన్ మరింత ఎక్కువగా లభిస్తుంది. ఎండబెట్టిన (డ్రై) ఆప్రికాట్స్ లో ప్రతి వంద గ్రాములకు 2.7 గ్రాముల ఐరన్ లభిస్తుంది. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు ఐరన్ శరీరానికి బాగా అందేలా తోడ్పడతాయి.

---




## మారిన జీవన శైలితో చాలా మందిలో ఊబకాయం సమస్య

## ముఖ్యంగా పొట్ట, నడుము చుట్టూ పేరుకుపోతున్న కొవ్వుతో ఇబ్బందులు

## కొన్ని రకాల పళ్లలోని పోషకాలు, రసాయన సమ్మేళనాలతో ఆ కొవ్వు కరుగుతుందంటున్న ఆరోగ్య నిపుణులు

## డైటింగ్, వ్యాయామంతోపాటు వీటిని అదనంగా చేర్చుకుంటేనే ప్రయోజనమని స్పష్టీకరణ

మారిన జీవన శైలితో చాలా మంది బరువు పెరిగిపోతున్నారు. ముఖ్యంగా పొట్టచుట్టూ, నడుము వద్ద కొవ్వు పేరుకుపోతోంది. ఊబకాయం ముసురుకుంటోంది. అలాంటివారు బరువు తగ్గేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. మొత్తంగా బరువు తగ్గినా... పొట్ట చుట్టూ ఉన్న కొవ్వు (బెల్లీ ఫ్యాట్) తగ్గడం మాత్రం కష్టమే. అయితే కొన్ని రకాల పళ్లను రోజూ మన ఆహారంలో చేర్చుకుంటే... బెల్లీ ఫ్యాట్ ను కరిగించడానికి తోడ్పడుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మొత్తంగా బరువు తగ్గడానికి కూడా వీలవుతుందని సూచిస్తున్నారు. అయితే డైటింగ్, వ్యాయామంతోపాటు అదనంగా ఈ పళ్లను తీసుకుంటేనే ప్రయోజనమని... వాటిని మానేస్తే లాభం ఉండదని స్పష్టం చేస్తున్నారు.



బెర్రీ జాతికి చెందిన పళ్లు... దానిమ్మ

స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీలు వంటి బెర్రీ జాతికి చెందిన పళ్లలో, దానిమ్మ పళ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ ఎక్కువ. ఇవి జీర్ణవ్యవస్థను సరిదిద్దుతాయి. కొవ్వు తగ్గే ప్రక్రియను వేగవంతం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు వాటి గ్లైసిమిక్ ఇండెక్స్ కూడా తక్కువని వివరిస్తున్నారు. ఇక దానిమ్మలోని పాలీఫెనాల్స్ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తాయని చెబుతున్నారు.

### యాపిల్స్...

యాపిల్స్ లో ఫైబర్ ఎక్కువగా, కేలరీలు తక్కువగా ఉంటాయని.. దీనితో కడుపు నిండుగా ఉన్నట్టు అనిపిస్తుందని, శరీరానికి శక్తి తక్కువగా అందుతుందని నిపుణులు చెబుతున్నారు. యాపిల్స్ లో ఉండే పెక్టిన్ అనే ప్రత్యేకమైన ఫైబర్ ఆహారం జీర్ణమయ్యే వేగాన్ని తగ్గించి, ఆకలిని నివారిస్తుందని వివరిస్తున్నారు.

### అవకాడోలు...

వీటిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, ఇతర రసాయన సమ్మేళనాలు శరీరంలో ఇన్ ఫ్లమేషన్‌ను తగ్గించి, కొవ్వులను కరిగించే హార్మోన్ల ఉత్పత్తిని పెంచుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

### నారింజ పళ్లు...

వీటిలో కేలరీలు తక్కువ, విటమిన్ సీ చాలా ఎక్కువని... శరీరంలో జీవక్రియలను వేగవంతం చేసి కొవ్వు తగ్గేందుకు తోడ్పడుతాయని నిపుణులు చెబుతున్నారు. నారింజ పళ్లలో అధికంగా ఉండే ఫైబర్... కడుపు నిండుగా ఉన్న భావన కలిగించి, ఆకలిని తగ్గిస్తుందని వివరిస్తున్నారు. బొప్పాయిలోని పాపైన్ అనే ఎంజైమ్ మన జీర్ణ వ్యవస్థను సరిదిద్ది, పొట్టచుట్టూ ఉన్న కొవ్వును తగ్గించేందుకు దోహదపడుతుందని వివరిస్తున్నారు.

దబ్బపండు (గ్రేప్ ఫ్రూట్)లో ఉండే ఎంజైమ్ లు శరీరంలో షుగర్ స్థాయులు, ఇన్సులిన్ విడుదలను నియంత్రిస్తాయని.. కొవ్వు కరిగేందుకు తోడ్పడుతాయని నిపుణులు చెబుతున్నారు. పుచ్చకాయ (వాటర్ మెలన్)లో ఉండే అర్జినైన్ అనే అమైనో యాసిడ్ శరీరంలో కొవ్వును కరిగించే ప్రక్రియను వేగవంతం చేస్తుందని వివరిస్తున్నారు. పైనాపిల్ లో ఉండే బ్రమెలీన్ ఎంజైమ్ మన జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపర్చి, కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుందని... కొవ్వు తగ్గేందుకు తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# 20 ఏళ్లు అయినా అదే అందం..!

మిల్కీ బ్యూటీ తమన్నా టాలీవుడ్ లో శ్రీ సినిమాతో ఎంట్రీ ఇచ్చి దాదాపుగా 20 ఏళ్లు అవుతుంది. ఇప్పటి వరకు ఆమె అందం ఏమాత్రం తగ్గలేదు అంటూ తాజా ఫోటోలను చూస్తే అర్థం అవుతుంది. మొదటి సినిమా తో పోల్చితే ఇప్పుడు అంతకు మించి అందంగా ఉంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. సోషల్ మీడియాలో రెగ్యులర్ గా ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఎక్కువగా పాపులారిటీని సొంతం చేసుకుంది. సోషల్ మీడియాలో ఈమె అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఎక్కువ సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూ దూసుకు పోతుంది అంటూ కామెంట్స్ చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. బాహుబలి తర్వాత తమన్నా పనైపోయిందని అనుకుంటున్న సమయంలో ఎప్పటికప్పుడు తన క్రేజ్ ను, తన స్టార్డంను నిరూపించుకుంటూ వరుసగా సినిమాల్లో నటిస్తూ వస్తుంది. తాజాగా ఈ అమ్మడు స్త్రీ 2, వేద సినిమాల్లో నటించడం ద్వారా మరింత పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆ రెండు సినిమాల్లోనూ స్పెషల్ అప్పియరెన్స్ అయినప్పటికీ ఆ సినిమాల క్రెడిట్ ఈమె స్థాయిని మరింతగా పెంచాయి అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు చూసి చాలా మంది ఫ్యాన్స్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి 20 ఏళ్లు కావస్తోంది, నాలుగు పదుల వయసుకు చేరువ అయినా ఇంతటి అందం ఏంట్రా బాబు అంటూ ప్రతి ఒక్కరూ షాక్ అవుతున్నారు. స్టార్ హీరోలకు ఇప్పటికీ సరి జోడీ అన్నట్లుగా అందంగా ఉన్న తమన్నా ను స్టార్ హీరోలు ఎక్కువగా పరిగణలోకి తీసుకోకున్నా ఎప్పుడు బిజీగానే ఉంటుంది. ఈ మధ్య కాలంలో ఈమె తెలుగు లో కంటే ఎక్కువ ఇతర భాషల్లో కనిపిస్తూ ఉంది. హీరోయిన్ గానే కాకుండా ఇతర ముఖ్య పాత్రల్లో, ఐటెం సాంగ్స్ లో నటించడం ద్వారా ఈ అమ్మడు రెగ్యులర్ గా వైరల్ అవుతూనే ఉంది. ఇప్పుడు అందమైన ఫోటోలతో వైరల్ అవుతోంది. మిల్కీ బ్యూటీ తమన్నా మెరుపుల డ్రెస్ లో మెరుపులు మెరిపిస్తోంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. క్లీ వేజ్ షో తో అదరగొట్టిన ఈ అమ్మడు పాతికేళ్ల పడుచు అమ్మాయి మాదిరిగా ఉంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. నెట్టింట ఈ అమ్మడు షేర్ చేస్తున్న ఫోటోలు, వీడియోలు మరోసారి ఆమె స్థాయిని పెంచాయి అనడంలో సందేహం లేదు. టాలీవుడ్ లో సుదీర్ఘ ఇన్నింగ్స్ తో సినిమాలు చేసిన హీరోయిన్స్ చాలా తక్కువ మంది ఉన్నారు. వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. ప్రస్తుతం టాలీవుడ్ లో పెద్ద సినిమాలు చేయడం లేదు, కానీ భవిష్యత్తులో వరుసగా సినిమాలు చేస్తుందనే నమ్మకం ను వ్యక్తం చేస్తున్నారు ఆమె ఫ్యాన్స్. మరి ఫ్యాన్స్ కోరుకున్నట్లుగా తమన్నా మళ్లీ బిజీ అయ్యేనా చూడాలి.





# నాని 'ప్యారడైజ్'..

## మామూలు కౌంటర్ ఇవ్వలేదు గా..




టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని.. వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. అందులో ఒకటి ప్యారడైజ్. దసరాతో మంచి హిట్ ను నానికి అందించిన శ్రీకాంత్ ఓదెల.. ప్యారడైజ్ కు దర్శకత్వం వహిస్తున్నారు. సికింద్రాబాద్ బ్యాక్ డ్రాప్ తో తెరకెక్కుతున్న ఆ సినిమాను పాన్ ఇండియా లెవెల్ లో సుధాకర్ చెరుకూరి గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి మేకర్స్ రిలీజ్ చేసిన రా స్టేట్ మెంట్ (వీడియో) వేరే లెవెల్ రెస్పాన్స్ అందుకుంది. యూట్యూబ్ లో అత్యధిక వ్యూస్ సాధించి రికార్డు సృష్టించింది. సినిమాపై అంచనాలు పెంచేసింది. తిరుగుబాటు, నాయకత్వంతో పాటు తల్లీ కొడుకుల అనుబంధం నేపథ్యంలో మూవీ తెరకెక్కిస్తున్నట్లు క్లారిటీ ఇచ్చేసింది. ముఖ్యంగా నానిని రెండు జళ్లతో చూపించిన తీరు ఆకర్షణగా నిలిచింది. నేచురల్ స్టార్ రా రస్టిక్ లుక్ అదిరిపోయింది. అయితే తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ, బెంగాలీ భాషలతో పాటు ఇంగ్లిష్, స్పానిష్ లాంటి విదేశీ భాషల్లో వచ్చే ఏడాది మార్చి 26న సినిమా విడుదల కానుంది. ఆ విషయాన్ని మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. కానీ కొద్ది రోజులుగా సినిమాపై సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. స్క్రిప్ట్ విషయంలో నాని ఆసక్తిగా లేరని, బడ్జెట్ కూడా ఎక్కువ కావడం వల్ల ప్రాజెక్ట్ ఆగిపోయిందంటూ వార్తలు వచ్చాయి. దీంతో మూవీ టీమ్ రెస్పాండ్ అయింది. కాస్త ఘాటుగానే స్పందించింది. రూమర్స్ క్రియేట్ చేసే వారిని జోకర్స్ తో పోల్చింది. ది ప్యారడైజ్ మూవీ వర్క్స్ అనుకున్న విధంగా జరుగుతున్నాయని మూవీ టీమ్ చెప్పింది. ఎంత గొప్పగా మూవీ రెడీ అవుతుందో త్వరలో చూద్దురు.. అప్పటి వరకు రూమర్స్ క్రియేట్ చేస్తూ బతకండని ఎద్దేవా చేసింది. గజరాజు నడుస్తుంటే గజ్జి కుక్కలు అరుస్తుంటాయి కదా! అంటూ సామెతను గుర్తు చేసింది. సినిమాపై అభిమానులు చూపిస్తున్న ప్రేమను గమనిస్తున్నామని చెప్పింది. అదే సమయంలో రూమర్స్ క్రియేట్ చేసేవారిని కూడా అబ్జర్వ్ చేస్తున్నామని, వాటితో ఒక శక్తిగా ఎదుగుతామని తెలిపింది. టాలీవుడ్ గర్వించే సినిమాగా ప్యారడైజ్ ఉంటుందని చెప్పింది. తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారంతా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు పేర్కొంది. మంచి అవుట్ పుట్ తో వస్తామని, తామంతా మూవీ కోసం అంతా కష్టపడుతున్నట్లు వెల్లడించింది. ప్రేక్షకులను కొత్త వరల్డ్ లోకి తీసుకెళ్తామని హామీ ఇచ్చింది. మరి ప్యారడైజ్ ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# అప్పుడే 29 ఏళ్లా? అసలు నమ్మబుద్ధి కావడం లేదు!



హీరోయిన్ రష్మిక మందన్నా చలనచిత్ర పరిశ్రమలో బిజీ హీరోయిన్‌గా మారిపోయింది. యానిమల్, పుష్ప 2: ద రూల్, ఛావా.. ఇలా వరుస బ్లాక్‌బస్టర్స్ అందుకుని బాక్సాఫీస్ క్వీన్‌గానూ మారింది. అయితే రంజాన్ పండక్కి రిలీజైన హిందీ సినిమా సికందర్ మాత్రం అంచనాలను అందుకోలేకపోయింది.

### నా విషయంలో నిజం కాదు

అయితేనేం.. ఈ బ్యూటీ చేతిలో ప్రస్తుతం మూడు సినిమాలున్నాయి. ఎంత బిజీగా ఉన్నా సరే సోషల్ మీడియా ద్వారా అభిమానులతో నిత్యం టచ్‌లో ఉంటుంది. మరో మూడు రోజుల్లో రష్మిక మందన్నా బర్త్‌డే (ఏప్రిల్ 4). ఈ సందర్భంగా ఆమె ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఓ పోస్ట్ పెట్టింది. 'ఇది నా బర్త్‌డే మంత్.. చాలా ఎగ్జయిట్‌గా ఉన్నాను. వయసు పెరిగే కొద్దీ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలన్న ఆసక్తి సన్నగిల్లుతుందని విన్నాను.

### నమ్మబుద్ధి కావట్లే

కానీ నా విషయంలో మాత్రం అది నిజం కాదు. ఏ యేటికాయేడు నా బర్త్‌డే జరుపుకునేందుకు మరింత సంతోషంగా, ఆతృతగా ఎదురుచూస్తున్నాను. అప్పుడే నాకు 29 ఏళ్లు వచ్చేస్తున్నాయంటే నమ్మబుద్ధి కావడం లేదు. గడిచిన ఏడాదిలో సంతోషంగా, ఆరోగ్యంగా ఉన్నాను. అందుకోసమైనా ఈ బర్త్‌డే సెలబ్రేట్ చేసుకోవాల్సిందే!' అని రాసుకొచ్చింది.

# పూల్ సైడ్ నటాషా

## ఒంపుల్ సొంపుల్

పూల్ సైడ్ పార్టీల్లో చెలరేగిపోవడం నటాషా స్టాంకోవిక్ కి కొత్తేమీ కాదు. హార్థిక్ పాండ్యాతో



ప్రేమాయణానికి ముందు ఈ బ్యూటీ హిందీ చిత్రసీమ, బుల్లితెర అనుబంధంతో అప్పట్లోనే రెచ్చిపోయేది. ఇక పెళ్లి తర్వాత నటాషా స్టాంకోవిక్ కొంత ప్రయివేట్ లైఫ్ ని స్థబ్దుగా గడిపేసింది కానీ, ఇప్పుడు మరోసారి తిరిగి చెలరేగిపోతోందని తాజాగా విడుదలైన సోషల్ మీడియా ఫోటోలు వీడియోలు చెబుతున్నాయి. తాజాగా పూల్ సైడ్ ట్రీట్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. హార్థిక్ పాండ్యా నుంచి విడిపోయిన తర్వాత నటాషా పూర్తిగా క్రైసిస్ లో పడిందన్న వాదనకు ఇది చెక్ పెడుతోంది. నటాషా ఫుల్ స్వింగ్ లో ఉంది. పూర్తిగా చిల్లింగ్ గా కనిపించింది. ఒంటరిగా ఉన్నా కానీ, తన ప్రయివేట్ లైఫ్ ని నచ్చినట్టు ఎంజాయ్ చేస్తోంది. ప్రస్తుతం నటాషా పూల్ సైడ్ ట్రీట్ కి సంబంధించిన ప్రత్యేక ఫోటోలను యువతరం అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. నటాషా ఒంపు సొంపుల విందు కళ్ల ముందు సాక్ష్యాత్కరించగా, దీనిపై అభిమానుల నుంచి ఘాటైన కామెంట్లు వచ్చి పడుతున్నాయ్. నటాషా టూ హాట్ గా ఉందంటూ పలువురు కామెంట్ చేస్తున్నారు. క్రికెటర్ హార్థిక్ పాండ్యా నుంచి విడిపోయిన నటాషా, ఇటీవలే వారి కుమారుడు అగస్త్యను హార్థిక్ చెంత విడిచి వెళ్లిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి బీచ్ సైడ్ వెకేషన్ ని నటాషా ఒక రేంజులో ఎంజాయ్ చేస్తోంది.

# టూపీస్ లో సింగ్ బ్యూటీ రంజు రంజుగా!



సామాజిక మాధ్యమాల వెల్లువలో పరిచయం లేని భామలు కూడా ఊహించని రీతిలో పాపులర్ అవుతు న్నారు. పరిశ్రమలో పాక్షికంగా కెరీర్ ని సాగించే భామలు తమని ఇన స్టా..ట్విటర్ లో ప్రచారం చేసుకుం టూ కొత్త అవకాశాలు అందుకుంటున్నారు. ఇండస్ట్రీతో ఆమాత్రం పరిచయమున్న భామలైతే అదనపు పాపులారిటీ కోసం సామాజిక మాధ్యమాల్ని ఆశ్రయిస్తున్నారు. వెడెక్కించే హాట్ ఫోటో షూట్లను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసి యువతరంలో హాట్ టాపిక్ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఎందరో టాప్ మోడల్స్ హీరోయిన్లుగా ప్రమోట్ అయ్యారు. తాజాగా హాట్ మోడల్ గా పేరు గాంచిన టీవీ నటి..సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్స ర్ రుహి సింగ్ మరో ఫోటోతో వేడెక్కించే పని పెట్టుకుంది. హీటెక్కించే టూపీస్ ఫోటోని స్పా స్పేస్ నుంచి ఇన్ స్టాగ్రమ్ లో కి వదిలిందిలా. డార్క్ కలర్ టూపీస్ లో ఇలా పాలరాతి అందంపై పరిమళించింది. తలను నేలపై పెట్టి, వెన్ను పూసను పైకి లేపింది. కాళ్లను సగం మడత పెట్టింది. తల వెనుక వైపుగా చేతులు చాచుకుంది. రెండు కళ్లు మూసి అలా కాసేపు భూలోకం వదిలి మరో లోకానికి వెళ్లిపోయింది. ఇందులో అమ్మడు స్కిన్ షోని హైలైట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. రుహి ఫాలోవర్స్ అమ్మడి అందాలు తనివి తీరా ఆస్వాదిస్తున్నారు. రుహిసింగ్ ఇప్పటికే అడపాదడపా వెబ్ సిరీస్ లు చేసింది. కానీ అవేవి అమ్మడని పెద్దగా హైలైట్ చేయలేదు. సరైన హాట్ సిరీస్ ఒకటి పడితే! రుహి సత్తా చాటుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాగే మ్యూజిక్ వీడియోల్లోనూ మెరుస్తోంది. ఈ ఏడాది %-%సోషల్ కరెన్సీ%-% అనే రియాలిటీ షోలో కంటెస్టెంట్ గా సందడి చేసింది.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620